

నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలి

విరిగిన కిటికీలను చూసి కలెక్టర్ సీరియస్

కుళ్లిన కూరగాయలు చూసి అనాసక్తి చూపిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంను వరంగల్ జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం వరండా దుర్వాసన వస్తుందని పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు. పాఠశాల గదులు, పరిసర ప్రాంతాలు, వంటగదు లను, విరిగిన కిటికీలను పరిశీలించి అక్కడి అపరిశుభ్రమైన వాతావరణం చూసి అసహనం వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానో పాధ్యాయులు రాంమోహన్ ఆదేశించారు.డైనింగ్ హాలు పరిశీలించి అపరిశు భ్రంగా ఉండటాన్ని గమనించి అను నిత్యం పర్య వేక్షించి పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా కిచెన్ గార్డెన్ ప్లాన్ చేసినట్లయితే పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందించిన వాళ్ళు అవుతామని స్కూల్ యజమానాన్ని ఆదే శించారు.పాఠశాల ఆవరణలో డ్రైనేజీకి మరమ్మతులు చేయించాలన్నారు. తాళం వేసి ఉన్న మరుగు దొడ్లను వినియోగంలోకి తీసుకు రావా లన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రభు త్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మెనూ ప్రకారం అందుతుందా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై స్ఫూర్తి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా కిట్లతో పాటు డిక్షనరీస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ పుష్పలత, ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి సౌజన్య, వైస్ ప్రిన్సిపాల్ మధు ఉన్నారు.

అందుబాటులో సరిపడా యూరియా

హన్మకొండ డీఏఓ రవీందర్‌సింగ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

యాసంగి సాగుకు యూరియా సరిపోనూ అందుబాటులోనే వుందని హన్మకొండ జిల్లా వ్యవసాయాధికారి రవీందర్‌సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25లో జిల్లాలో 1లక్షా 86 వేల 940 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయనున్నట్లు అంచనా వేయగా, ఇందుకుగాను 25,223 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 12,090 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో వున్నాయి. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో 10,032 మెట్రిక్ టన్నుల యూరియా ప్రైవేటు, సంస్థాగత డీలర్లకు పంపిణీ చేశామన్నారు. జనవరి నెలకుగాను 4,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనవరి నెలకుగాను 20,507 మెట్రిక్ టన్నుల యూరియా రేక్‌ల ద్వారా సరఫరా అయ్యేలా ప్రణాళిక వుందని తెలిపారు. దీనిలో హన్మకొండ జిల్లాకు 4,500 నుండి 5,000 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించడం జరిగిందన్నారు. తగినంత యూరియా నిల్వలున్నందునా రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే ఫిర్యాదు చేయండి

మహబూబాబాద్ డీఏఓ విజయ నిర్మల

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లాలో రైతుల అవసరాలకనుగుణంగా యూరియా నిల్వలు అందుబాటులో వున్నాయని, అధిక ధరలకు విక్రయిస్తే ఫిర్యాదు చేయాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయాధికారి విజయ నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎండాకాలం సీజన్‌లో 65వేల843ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయని, ఇందుకుగాను 10వేల486 మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో వుంచాము. కేసముద్రం మండలంలో డీలర్ల వద్ద యూరియా నిల్వలున్నాయని పేర్కొన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే మండల వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.



నూతన కార్పొరేట్ వ్యవసాయ విధానాన్ని వ్యతిరేకించండి

రైతు వ్యతిరేక మోడీ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-నర్సంపేట

కనీస మద్దతు ధర హక్కు చట్టం చేయాలని జాతీయ రైతు సంఘం సంఘం నాయకులు జగ్జీత్‌సింగ్ దల్లెవాలే 44రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాచర్ల బాలరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గతంలో తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలని దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం ఆధ్వర్యంలో ఆందోళన చేయగా ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకొని అవుతుందని, మోడీ రైతులకు క్షమాపణ చెబుతూ కనీసం మద్దతు ద్వారా హక్కు చట్టం చేస్తామని ప్రకటించారన్నారు. ఇప్పటి వరకు చట్టం ఊసే ఎత్తకపోగా మోడీ ప్రభుత్వం మరొక రూపంలో కార్పొరేట్ అనుకూల నూతన వ్యవసాయ విధానాన్ని తీసుకొస్తుందన్నారు. మద్దతు ధర హక్కు చట్టం కోసం పంజాబ్‌లో రెండు నెలలుగా రైతులు ఉద్యమాలు చేస్తుంటే అక్రమ కేసులు బనాయించి జైల్లో నిర్బంధాన్ని విధిస్తుందన్నారు. ప్రభుత్వం ఇదే విధానాలు కొనసాగిస్తే మళ్లీ దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గట్టి కష్ణ, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పూలక్క, పీడీఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అజయ్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు రంజిత్, మాడ అశోక్, బుర్ర వీర స్వామి, భద్రాజి సోమయ్య, విజయ, తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ షాపులో తనిఖీలు

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వం నిషేదించిన మందును విక్రయిస్తున్నట్లుగా సమాచారం రావడంతో డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు, ఔషద నియంత్రణ అధికారులు బుధవారం సాయంత్రం వరంగల్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలోని గుడ్ హెల్త్ మందుల షాపులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వం నిషేంధించిన మత్తు కలిగించే టాబ్లెట్లను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా యువతకు విక్రయిస్తునట్లుగా అధికారులకు నిర్ధారణ రావడంతో పాటు సదరు మందుల షాపు నుండి నిషేధిత టాబ్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకొని. మందుల షాపు యజమానిని అధికారులు అదుపులోకి తదుపరి దర్యాప్తు కోసం నిందితుడిని ఇంతేజార్గంజ్ పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్ఐ శివ కేశవులు, వరంగల్ డ్రగ్ కంట్రోల్ ఇన్స్ స్పెక్టర్ అరవింద్ కుమార్, ఆర్ఎస్ ఐ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నమ్మిన తెలుగు దినపత్రిక

1

వరంగల్

గురువారం జనవరి 09, 2025

రైతులు పంట ఉత్పత్తులను ఆరబెట్టి తీసుకురావాలి

- జేడీఎం ఉప్పుల శ్రీనివాస్

నవతెలంగాణ-కాశిబుగ్గ



రైతులు తమ పంట ఉత్పత్తులను తేమశాతం ఎక్కువగా లేకుండా ఆరబెట్టి మార్కెట్‌కు తీసుకురావాలని మార్కెటింగ్ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ సూచించారు. బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మిర్చి యార్డును జేడీఎం శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మార్కెట్‌కు తీసుకువచ్చే సరుకు బస్తా బరువు 45కిలోల కంటే ఎక్కువ ఉన్నచో సరుకు దెబ్బ తింటుందన్నారు. అదేవిధంగా తేమశాతం ఎక్కువ లేకుండా సరుకును రైతులు పొలంలోనే ఆరబెట్టి మార్కెట్‌కు తీసుకు వచ్చినట్లయితే మంచి ధర లభిస్తుందని రైతులకు వివరించారు. కార్యక్రమంలో డిడిఎం పద్మావతి, మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'కుడా' ఓసిటీలో మౌలిక వసతులు కరువు

బాధ్యత విస్మరించిన 'కుడా'

అస్తవ్యస్త డ్రైనేజీతో అవస్థలు

13వ విడత వేలానికి స్పందన కరువు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) సొంతంగా వరంగల్ నగరంలో 'ఓ' సిటీ గేటెడ్ కమ్యూనిటీని ఏర్పాటు చేసి ప్లాట్లను వేలం వేసి రూ.275కోట్ల వ్యాపారం చేసుకుంది. లే అవుట్ ప్లాట్లు చేసిన వారు నియమ, నిబంధనల మేరకు అభివృద్ధి చేయకపోతే చర్యలు తీసుకునే 'కుడా' అధికారులు, సొంతంగా వారు చేసిన లే అవుట్ 'ఓ' సిటీ గేటెడ్ కమ్యూనిటీలో మాత్రం అభివృద్ధి చేయలేకపోయారని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. 'కుడా' ఎన్టీసి నుండి 117.00 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఈ భూములు గతంలో ఆజాంజాహి మిల్లుకు సంబంధించినవి. ఈ భూముల్లో లే అవుట్ చేసి గేటెడ్ కమ్యూనిటీగా అభి వృద్ధి చేయనున్నట్లు 'కుడా' చేసిన ప్రకటనతో నగర వాసులు అధిక ధరలతో బహిరంగ వేలంలో ప్లాట్లను కొనుగోలు చేసి ఇండ్లను సైతం నిర్మించు కున్నారు. 12విడతల్లో ఓ సిటీ ప్లాట్లను బహిరంగ వేలంలో 'కుడా' అధికారులు విక్రయించారు. 12వ విడతలో కమర్షియల్ స్థలం గజానికి రూ.1.11లక్షల ధర పలికింది. రెసిడెన్షియల్ ప్లాట్ గజానికి రూ.83 వేల ధరతో కొనుగోలు చేశారు. 'ఓ' సిటీ ప్లాట్ల వ్యాపారంతో 'కుడా' పెద్ద ఎత్తున ఆదాయాన్ని సమకూర్చుకుంది. 13వ విడతలో జనవరి 5న బహిరంగ



వేలం జరగాల్సి వుండగా, కొనుగోలుదారులు ఎవరూ రాకపోవడంతో వాయిదా వేశారు. ఇది రెండోసారి వాయిదా వేయడం గమనార్హం. గేటెడ్ కమ్యూనిటీలో సరైన అభివృద్ధి చేయకపోవడం వల్లే ఈసారి బహిరంగ వేలానికి పెద్దగా నగరవాసులు స్పందించలేదన్న ప్రచారం జరుగుతుంది. 'కుడా' అధికారులు గేటెడ్ కమ్యూనిటీలో కమ్యూనిటీ హాలు, పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్‌లైన్, రోడ్లు, వీధి దీపాలు, స్టేడియం తదితర వసతులను కల్పించాల్సి వుంది. 'కుడా'కు ఛైర్మెన్లు మారుతున్నా పాలనలో పారదర్శకత కనిపించడం లేదు. నిర్లక్ష్యం వీడడం లేదు. ఓ సిటీ, యుని సిటీ, ఇప్పుడు 'మా' సిటీ పేరిట వెంచర్లు అభివృద్ధి చేసి ప్లాట్లను బహిరంగవేలంతో కోట్లాది రూపాయల

మౌళిక వసతులు కల్పించని 'కుడా'

'కుడా' మొదటిసారి గేటెడ్ కమ్యూనిటీగా వరంగల్ ఓ సిటీని ఏర్పాటు చేసి ప్లాట్లను బహిరంగ వేలం వేసి కోట్ల రూపాయల వ్యాపారం చేసి లబ్ది పొందింది. కాని ఈ కాలనీలో కనీస మాత్రంగా మౌళిక వసతులను ఏర్పాటు చేయడంలో విఫలమైంది. గేటెడ్ కమ్యూనిటీగా డెవలప్ చేస్తామని 'కుడా' ప్రకటిస్తేనే నగరవాసులు లక్షలాది రూపాయలు వెచ్చించి బహిరంగ వేలంలో ప్లాట్లను కొనుగోలు చేశారు. ఇప్పటికీ భూగర్భ డ్రైనేజీ లేదు. కమ్యూనిటీ హాలు, స్టేడియం నిర్మించలేదు. గేటెడ్ కమ్యూనిటీ ఆర్చ్‌ల నిర్మాణం సైతం అసంపూర్తిగానే మిగిలిపోయింది.



పుల్లూరు సుధాకర్, అధ్యక్షులు, ఫోరం ఫర్ బెటర్ వరంగల్



లాభాలను ఆర్జిస్తున్న 'కుడా' మౌళిక వసతుల కల్పనలో ఎక్కడేసిన గొంగలి అక్కడేనన్న చందంగా ప్రవర్తిస్తుంది. ప్రైవేటు వెంచర్ల యజమానులపై పెత్తనం చేసే 'కుడా' అధికారులు సొంతంగా ఏర్పాటు చేసిన ఓ సిటీలో మాత్రం ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్లను నిర్మించుకున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించలేకపోయారన్న విమర్శలున్నాయి.

డ్రైనేజీ లేక అవస్థలు

వరంగల్ 'ఓ' సిటీ గేటెడ్ కమ్యూనిటీలో భూగర్భ డ్రైనేజీ కల్పించకపోయినా కనీసం ఇప్పటికీ ఓపెన్ డ్రైనేజీలను పూర్తిస్థాయిలో నిర్మించకపోవడం గమనార్హం. దీంతో రోడ్లపైనే మురుగు నీరు పేరుకుపోయి ఇబ్బందికరంగా మారడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీలోని 12బి రోడ్డులో బహిరంగ డ్రైనేజీలను నిర్మించలేదు. దీంతో రోడ్లపైనే మురుగు ప్రవహిస్తుంది. 'కుడా' అధికారులు ఓ సిటీ కాలనీలో వాస్తవానికి భూగర్భ డ్రైనేజీని ఏర్పాటు చేయాల్సి వున్నా నేటికీ ఏర్పాటు చేయలేకపోయారు.

భూగర్భ డ్రైనేజీ ఊసే లేదు..

వరంగల్ 'ఓ' సిటీలో నేటికీ భూగర్భ డ్రైనేజీ ఊసే లేదు. బహిరంగ డ్రైనేజీ కాలువలను సైతం పూర్తిస్థాయిలో నిర్మించకపోవడం గమనార్హం. రోడ్డు నెంబర్ 12బిలో సైడ్ డ్రైన్‌ల నిర్మాణం చేయకపోవడంతో మురుగు రోడ్లపై ప్రవహిస్తుండడంతో కాలనీవాసులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

గేటెడ్ కమ్యూనిటీలో గేట్లేవీ..?

ఓ సిటీ గేటెడ్ కమ్యూనిటీగా 'కుడా' అధికారులు నామకరణం చేసినా నేటికీ కాలనీలోకి ప్రవేశించే రోడ్డుకు ఆర్చ్‌ల నిర్మాణాన్ని సైతం పూర్తి చేయలేదు. గేట్లను సైతం నేటికీ అమర్చలేదు. గేటెడ్ కమ్యూనిటీగా పేరు పెట్టినా దశాబ్ధ కాలంగా ఈ కాలనీని అభివృద్ధి చేయడంలో 'కుడా' అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. బయట నుండి కాలనీలోకి వెళ్లాల్సిన ప్రధాన రహదారుల అభివృద్ధి ప్రవేశం వద్ద నిర్మించాల్సిన ఆర్చ్‌లను నేటికీ నిర్మించకపోవడంలో 'కుడా' అధికారులు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తుంది. కాలనీకి పూర్తిస్థాయిలో ప్రహరి గోడను సైతం నిర్మించకపోవడం విమర్శలకు తావిస్తుంది.

మౌళిక వసతులేవీ..

కాలనీలో నేటికీ మౌళిక వసతులను కల్పించడంలో 'కుడా' అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. కమ్యూనిటీ హాలు, స్టేడియం నిర్మాణాలను నేటికీ చేపట్టలేక పోయింది. పార్క్‌ను సైతం స్థలం కేటాయించినా, పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, సక్రమంగా నిర్వహించడంలో లోపాలు కనిపిస్తున్నాయి.

యువత మత్తులో చిత్తు కావొద్దు



- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్‌ను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిది

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ-సంగెం

ప్రస్తుతం దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని, యువత మత్తు వల్ల జీవితాన్ని చిత్తు చేసుకోవద్దని, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డ్రగ్ అవేర్నెస్, మత్తు పదార్థాల నియంత్రణ అవగాహన సదస్సులో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలంటే చిన్నతనం నుంచే అవగాహన ముఖ్యమని తెలిపారు. ఒకప్పుడు అభివృద్ధి చెందిన నాగరాలకే పరిమితమైన డ్రగ్స్ ఇప్పుడు మారుమూల గ్రామాల వరకు చేరుకోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రస్తుతం ఏ చిన్న సందర్భానికైనా మత్తు పనియాలు, మాదక ద్రవ్యాలు ఉంటేనే సెలెబ్రేషన్ అనే విధంగా నేటి యువత ఆలోచిస్తున్నారని, ఇది మంచి పరిణామం కాదని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస అయితే మన మనమే నియంత్రణ కోల్పోతామని దానివల్ల అనేక నేరాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దారితిస్తోందని తెలిపారు. ఒకసారి డ్రగ్స్‌కి బానిస అయితే బయట పడటం చాలా కష్టమని, దానివల్ల జీవితమే నాశనం అవుతుందని అన్నారు. ముఖ్యంగా యువత ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని దానికి అనుగుణంగా ఆలోచన చేస్తూ ఆ లక్ష్యాన్ని సాధించుకునే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. డ్రగ్స్ అంటే కేవలం గంజాయి, కొకైన్ వంటివి మాత్రమే కాదని ఆల్కహాల్, సిగరెట్ వంటివి కూడా డ్రగ్స్ కిందకే వస్తాయని తెలిపారు. ముందుగా సరదాగా మొదలు పెట్టి తర్వాత వాటికీ బానిసలుగా మారుతున్నారని వెల్లడించారు. ఇలాంటి వాటికీ దూరంగా ఉండాలంటే మన మీద మనకు నియంత్రణ ఉండాలని సూచించారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, వాగ్దేవి కళాశాల డీన్ వివిఎన్ శర్మ, డాక్టర్ భాస్కరరావు, డాక్టర్ మురళి, నార్కోటిక్ డిఎస్పి సైదులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఆకుల పెళ్లి మధు, జక్కి శ్రీకాంత్, తదితర పోలీస్, నార్కోటిక్, ఇతర జిల్లా అధికారులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ బడులు

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం



ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ బొల్లికుంటలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు గదులను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన చేయిస్తున్నారని, దానికి తోడు రుచికరమైన మధ్యాహ్న భోజనం, అల్పాహారం, ఉచిత దుస్తులు, పుస్తకాలు, తదితర వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అన్ని కులాల పేద విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కలిగిస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని, బీఆర్ఎస్ నాయకులు కావాలనే గురుకుల పాఠశాలపై విమర్శలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ బాబు, డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్),సమన్వయ కమిటీ సభ్యులు వాలుగుల రాజు, ఎండీ జానీ, తాటికాయల క్రిష్ణంరాజు, ఆకుల మధు, బట్టమేకల భరత్ యాదవ్, సిరికొండ సంపత్ ఏల్లాపురం భరత్, మార్గం మహేష్, సంబంధిత శాఖ ఏఈ, డిఈ, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్

నవతెలంగాణ-పర్వతగిరి

చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి వేయించాలని వరంగల్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఐ.ప్రకాష్ సూచించారు.మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు రికార్డులను, వ్యాక్సిన్ స్టోరేజ్ తనిఖీ చేశారు. అనంతరం ఆయన చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక



టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. రోళ్లకల్, పర్వతగిరి సబ్ సెంటర్‌లలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్ప కుండా వేయించాలని, అందువల్ల వారు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాక్సిన్ మేనేజర్ రవీందర్, హెచ్ఈఓ విద్యాసాగర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్‌రాజ్, డా.మౌనిక, ఫార్మసిస్ట్ రాజేందర్, ఆరోగ్య పర్య వేక్షకురాలు వసంత, ఏఎస్ఎంలు,ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

బాలిక విద్యాభివృద్ధి అధికారి ఫ్లోరెన్స్

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని బాలిక విద్యాభివృద్ధి అధికారి ఫ్లోరెన్స్ అన్నారు. బుదవారం మండలంలోని ఉప్పరపల్లి పాఠశాలలో అపార్ ఐడి ఎంట్రీ వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆధార్ తరహాలో అపార్(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)గుర్తింపు కార్డు అందుబాటులోకి వస్తుందన్నారు.అపార్ కార్డుతో దేశంలో కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే దగ్గర పొందుపరిచి ఉంటాయన్నారు. విద్యార్థి ఎల్‌కేజీలో చేరినప్పటి నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు అన్ని వివరాలు ఇందులో ఉండనున్నాయన్నారు. ఈ కొత్త కార్డును ఆధార్ సంఖ్యతో పాటు 'అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఏబీసీ)' అనే ఎడ్యులాకర్‌కు అనుసంధానించడం జరుగుతుందని, ఈ అపార్ నెంబర్‌నే విద్యార్థి జీవితకాల ఐడీగా పరిగణించనున్నారని తెలిపారు. విద్యార్థి అకడమిక్ జర్నీ, విద్యా ప్రయాణం, విజయాలు అన్నింటిని పొందుపరచనున్నామన్నారు.పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రామీణ స్థాయి క్రీడలతో నైపుణ్యం వెలికితీత


నవతెలంగాణ-నెక్కొండ

గ్రామీణ, మండల స్థాయి క్రీడాకారుల్లోని నైపుణ్యం వెలికి తీసేందుకు జిల్లా స్థాయి క్రీడలు దోహదపడతాయని వేసవి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏఐఎబ్లాసి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో నెక్కొండలో జిల్లాస్థాయి వాలీబాల్, కబడ్డీ క్రీడా ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడాఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కబడ్డీలో ప్రథమ, ద్వితీయ, తతీయ, చతుర్థి బహుమతులతోపాటు వాలీబాల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందిస్తామన్నారు. ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని, న్యాయ నిర్ణయతలదే తుది నిర్ణయమన్నారు.సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కమిటీ నాయకులు జనార్ధన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, ఆయా పాఠశాలల పీఈటిలో పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మెసేజ్‌లను నమ్మొద్దు

వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య

నవతెలంగాణ-వర్ధన్నపేట



సైబర్‌క్రైమ్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచు కొని వారి కుటుంబ సభ్యులను చైతన్యం చేయాలని వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య అన్నారు. బుధవారం వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలు ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీబీ నర్సయ్య మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్‌లైన్ మిసేజ్‌లను నమ్మకూడదన్నారు. ఫోన్‌లలో వచ్చే ఓటీపీలను ఎవ్వరితో షేర్ చేయకుండదన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్సిసి క్యాడర్ అధికారి, ఎస్సైలు భుక్య చందర్,రాజు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com

ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం



నవతెలంగాణ-ఐనవోలు

జనవరి 13 నుండి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వం కలిసి దేవదాయశాఖ తరపున ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, సిబ్బంది స్వామివారి తీర్థ ప్రసాదలను సీఎంకు అందించి, శేష వస్త్రాలతో సత్కరించగా, ఆలయ అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి వేద వేదాశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ, టెస్కాబ్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ నివాసంలో బుధవారంఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, టెస్కాబ్, వరంగ ల్ డీసీసీ బీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీబీ, టెస్కాబ్ డైరీ, క్యాలెండర్‌లనుమంత్రి సురేఖ వారితో కలిసి ఆవిష్కరించారు.

ప్రభుత్వంపై అన్ని వర్గాల అసంతృప్తి : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మహిళలకు సముచిత స్థానం దక్కిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారంసంక్రాంతి పండగను పురస్కరించుకొని ము గ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలు ఇచ్చి అమలుమరిచిన కాంగ్రెస్ 6 గ్యారంటీలు గయబ్‌అయ్యాయి 420 హామీలు వట్టి మాటలే అని రుజువైందన్నారు. కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో విధ్వంసం, పోలీసుల పాలన సాగుతోందిప్రజా పాలనకాదు ప్రతీకారపాలన నడుస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నం, మధు బొంగు అశోక్ యాదవ్, పులి రజినీకాంత్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- **డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకుని పదవి నుండి తొలగించాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, నాయకులు చింత ఆంజనేయులు బుధవారం కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రంఅందజేశారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ కాకతీయ క్యాంపస్ దళిత విద్యార్థులు, ఉద్యోగుల పట్ల అమానుషంగా ప్రవర్తించడం, పరోక్షంగా కుల వివక్షతను పాటించడం, అవమానకరంగా మాట్లాడుతున్నారన్నారు. గతంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా అర్హత సాధించకుండానే, సీనియర్ ప్రొఫెసర్‌గా చెలామణి అవ్వడం, ఆయన డిపార్ట్‌మెంట్‌లో విద్యార్థులకు కనీసం తరగతుల చెప్పకపోవడం, రిక్రూట్‌మెంట్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు పరిపాలనకు సంబంధించిన పదవుల్లోనే కొనసాగుతూ, విద్యాబోధన పూర్తిగా మర్చిపోయారని, గతంలో ఎగ్జామినేషన్ బ్రాంచ్ కంట్రోల్‌గా సైన్స్‌డీన్‌గా ఉన్న బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమయ్యాడన్నారు. రిజిస్ట్రార్ వ్యవహారంపై గతంలో ఉన్నత విద్యా మండలికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో బహిర్గతం చేయాలని, పరిపాలనకు సంబంధించిన పదవుల్లో ఆయనకు అవకాశం ఇవ్వవద్దని వినతి పత్రంలో తిరుపతి కోరారు.

జీపీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నడికూడ

గ్రామ పంచాయతీ కారోబార్, సిబ్బంది సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎంపీవో చేతన్‌రెడ్డి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కారోబార్లు, మల్టీపర్పస్ వర్కర్లు అందరికి ప్రతీనెల మొదటి వారంలోనే వేతనాలు అందించడానికి కృషి చేస్తోందని అన్నారు. ఆ మేరకు సిబ్బంది కూడా పనివేళలు పాటించి పని చేస్తూ గ్రామాలను ఎల్లపుడు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ ఇజీఎస్ ఈసి రజినీకాంత్, సంఘం జిల్లా అధ్యక్షుడు కూకట్ల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల రమేష్, పర్ష భాస్కర్, జిల్లా ఇన్చార్జ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని పంథిని, ఐనవో లు గ్రామాల్లో పలువురు మృతిచెంద గా బీఆర్ఎస్, జీఎంపీఎస్ నాయకులు బుధవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని పంథినిలో ముంజరాంబాబు, ముంజసాయిలు అనారోగ్యంతో మృతిచెందగావారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ బరిగెల సదానందం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట నాయకులు ముంజఎల్లయ్య, ముంజ ఉప్పలయ్యముంజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. ఐ నవోలు మండల కేంద్రంలో కత్తుల నాగలక్ష్మి ఇటీవల మృతిచెందగా జీఎంపిఎస్ ప్రధాన కార్యదర్శి నల్లబెట్ల చిన్న రాజుయాదవ్ బాధిత కుటుంబాన్ని పరా మర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో నక్క కొమురయ్య, సంగం శ్రీనివాస్, నరిగ రాజేష్, కత్తుల రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వేలేరు

ఎంఆర్సీ, జెడ్పిహెచెస్ వేలేరు పాఠశాలలో టిపిటిఎఫ్ వేలేరు మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం ఇఓ మొగిలిచెర్ల చంద్రమౌళి, ఇన్చార్జి హెచ్ఎం జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు, టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.సదయ్య, బి.హరిలాల్, ఉపాధ్యక్షులు ఆర్.వెంకటస్వామి, కార్యదర్శి రమేష్, జిల్లా కౌన్సిలర్లు అబ్దుల్‌సత్తార్, డి.సదానందంలు పాల్గొన్నారు.

ఓర్వలేకే అక్రమకేసులు

నవతెలంగాణ-నడికూడ

మాజీ మంత్రి కేటీఆర్‌కు ప్రజల్లో వచ్చే ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రె స్ ప్రభుత్వం అక్రమకేసులు నమోదు చేస్తుందని బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్ అన్నారు. బు ధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ వ్యక్తిగత కక్షలు కాకుండా రాష్ట్ర అభివృద్ధి కార్యక్ర మాలపై దృష్టి పెట్టాలన్నారు.

దర్గా షరీఫ్ ఉత్సవాల్లో ఎంపీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ముస్త్యాలపల్లిలో బుధవారం ఉర్సుషరీఫ్ హజ్రత్‌సయ్యద్ మదార్ షావలి రైమతుల్లా అలైహి దర్గా షరీఫ్ ఉత్సవాలకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరిప్రకాశ్‌రెడ్డిలు హాజరుకాగా దర్గా నిర్వాహకులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, వసతి గృహాల షెడ్డు ఏర్పాటుకు చేయాటకు సహకరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మతసామరస్యాన్ని కాపాడుతూ అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తుందన్నారు. అనంతరం రాయపర్తి గ్రామంలోని అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, పరకాలపట్టణ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్ల చిన్ని, మండల పార్టీ కార్యదర్శి మలహాలరావు, పర్థం మల్లారెడ్డి, బి.దామోదర్, తలగంప రవి, జి.సదానందం, బి.స్వామి, బి.అనిల్, పి.తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలకు చర్యలు తీసుకోవాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య**



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలను ఈనెలలో కనీసం రెండు శాతం ఎక్కువయ్యేలా చూడాలని హనుకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లాలోని పీహెచ్‌సీలు,యూపీహెచ్‌సీల వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్షసమావేశంలో కలెక్టర్ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని పీహెచ్‌సీల వారిగా సమీక్షించారు. అలాగే ఎవరైతే తమ లక్ష్యాన్ని పూర్తిగా అందుకోలేదో వారు మార్చి వరకు వరకు 100శాతం లక్ష్యాన్ని సాధించాలన్నారు. ముఖ్యంగా ప్రతి పీహెచ్సీలో నెలకు ఒక సాధారణ ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని, 24/7 ఆరోగ్య కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేయాలని సాధారణ ప్రసవాలు నిరంతరం నిర్వహించాలన్నారు.

ఈ నెలలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాలను రెండు శాతం అదనంగా జరిగేలా కృషి చేయాలన్నారు. సి సెక్షన్ ప్రసవాలను తగ్గిస్తూ ప్రభుత్వ ఆసువత్రిలో ప్రసవాలను ప్రోత్సహించేలా క్షేత్ర స్థాయి సిబ్బంది అవగాహన కలిగించాలన్నారు. అ సంక్రమిత వ్యాధుల రీస్క్రినింగ్ మార్చి వరకు 100శాతం పూర్తి చేయాలని అలాగే వారికి ఫాలోఅప్ సేవలు కూడా 100 శాతం అందించాలన్నారు.

టీబీ కేసులను గుర్తించేందుకు పరీక్షలు ఎక్కువగా నిర్వహించి సరియైన చికిత్స అందించాలని, చికిత్స తీసుకుంటున్న వారికి ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ఈ ఔషధీ పోర్టల్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని పీహెచ్‌సీల్లో మందుల కొరత లేకుండా చూడాలని అలాగే గుర్తించినటువంటి ఆసుపత్రులను జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, వైద్యాధికారులు, సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు , గురుకుల పాఠశాలలను నిరంతరం సందర్శించాలని ఆదేశించారు. అలాగే పీహెచ్‌సీలో ఉన్నటువంటి సమస్యలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న అవసరమైనటువంటి రిపేర్లు, ప్లంబింగ్ ఎలక్ట్రిసిటీ సంబంధించిన కొన్నిసమస్యలను దృష్టికి తీసుకురాగా అవన్నీ డిఎంహెచ్ఓకు సమర్పించాలని దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య వైద్యాధికారులుతో మాట్లాడుతూ మొదటి ప్రసవమైన వారందరూ కూడా, రెండవ కాన్పు సంబంధించి పీహెచ్‌సీలో వైద్యాధికారిని సంప్రదించి, పరీక్షించిన అనంతరమే ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు. లింగనిర్ధారణ పరీక్షలు,ఎంటిపి చట్టం నియమానికి వ్యతిరేకంగాఅబార్షన్లు నిర్వహించే వారి గురించి ఫిర్యాదు చేయడానికి కలెక్టరేట్‌లో ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన కంప్లైంట్ బాక్స్, మెయిల్ ఐడిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రత్యేకంగా ఒక మెయిల్ ఐడిని pndtmtpcomplaintsdmhohnk@gmail.com రూపొందించడం జరిగిందన్నారు. అలాగే104, 181, 1098, 100 టోల్‌ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి.మధన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయకుమార్, పిఓడిటిటి డాక్టర్ కే. లలితాదేవి, డిటిసిఓ డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇత్యధార, అహ్మద్, డాక్టర్ నాగరాజు, వి.అశోక్‌రెడ్డి, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

యూనివర్సిటీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలి

- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం యూనివర్సిటీలోని యూనియన్ కార్యాలయంలో ఏ.రాంచందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగుల రమేష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా డిపార్ట్‌మెంట్ హాస్టల్స్ కాలేజీలో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలని లేనిపక్షంలో టైంస్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాన్ని అందరికీ తక్షణమే అమలుచేయాలని యూనివర్సిటీ అధికారులను ఆయన కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చనిపోయినా, పదవీ విరమణ పొందినా రూ.10లక్షల నగదు పరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలకు ఇవ్వాల్సిన గ్రాంట్స్‌ను తక్షణమే విడుదల చేయాలని విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేయాలన్నారు.

తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి మాట్లాడుతూ కేయూలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ఉన్న ఖాళీ పోస్టులు కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో భర్తీ చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్‌తో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని యూనివర్సిటీ అధికారులను కోరారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చకాయల చిరంజీవి, ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, పి.రాజు, ఎం.మధు, శోభన్‌కుమార్, ఎం.శ్రీనివాస్, పి.శోభ, ఎస్.శ్రీనివాస్, రమేష్ కృష్ణ, రవి, సందీప్, ప్రభాకర్, రణధీర్, రంజిత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దళితులపై నేటికీ కొనసాగుతున్న వివక్షత, దాడులు

- **కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**



నవతెలంగాణ-నయీంనగర్

దేశంలో ఏదో ఒక రాష్ట్రాలలో ఏదో ఒక చోటా వివిధ రకాలుగా దళితులపై వివక్షత, దాడులు కొనసాగుతూనే ఉన్నాయని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండ రాంనగర్ జిల్లా కార్యాలయంలో కేవీపీస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంద సంపత్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎస్సీలు, ఎస్టీలు దళితులు వెనుకబడిన తరగతులపై అత్యాచారాలు ,దాడులు ,కుల బహిష్కరణలు, మతోన్మాదదాడులు పెరుగుతూనే ఉన్నాయన్నారు. అంబేద్కర్ దేశ దిక్సూచి అని, అందరివాడని మోడీ చెబుతున్న మాటలు అసత్యాలుగా దేశ ప్రజలు చూస్తూనే ఉన్నారని, ఎందుకంటే స్వయంగా తన మంత్రివర్గంలో ఉన్న అమీషా పార్లమెంట్లో ప్రస్తావించిన మాటలే ఉదాహరణలని అన్నారు. ప్రధానమంత్రిగా ఉన్న మోడీ రాష్ట్రాలలో అనేక రకాల కులాల పేరుతో, మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో ప్రజలపై నిరంతరం గొడవలు సృష్టిస్తూ దాడులు, దౌర్జన్యాలు, హత్యలని ప్రోత్సహిన్నారన్నారు. మనుధర్మశాస్త్రమే భారతదేశానికి దిక్సూచి అనే విధంగా ఒకే దేశం, ఒకే పన్ను, జమిలి ఎన్నికలపేరుతో, జీఎస్టీల పేరుతో ప్రజలపై అనేక భారాలు మోపుతున్నారన్నారు. రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో ప్రధానోపాధ్యా యుడిపై జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండించే విధంగా నిందితులపై కేసు నమోదు అయ్యేంతవరకు ఆందోళనలు, పోరాటాలను ఉధృతంచేయడంతో పాటు రాజ్యాంగం కల్పించిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులని నమోదు చేసే దాంట్లో జాప్యం లేకుండా తగుచర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ ఉమ్మడిజిల్లా అధ్యక్షులు మంద మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, నాయకులు కారు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన అవసరం

నవతెలంగాణ-నయీంనగర్

సైబర్‌నేరాల పట్ల ప్రజలు,విద్యార్థులు యువత, పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని హంటర్ రోడ్ లోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో సత్యంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్‌నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. విద్యార్థినిలు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి కన్న తల్లి దండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ , లెక్చరర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హసన్‌పర్తి : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని భీమారంలోని గౌతమ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల, అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేయూ సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఎలాంటిమోసాలకు పాల్పడుతు న్నారో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసానికి గురైతే తక్షణమే100 కు, లేదాస్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది ఆధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



వరంగల్ నుండి ఉప్పల్‌కు ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సంక్రాంతి పండుగ సందర్భంగా వరంగల్ రీజినల్ ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ఈనెల 8 నుండి 13 వరకు మొత్తం 660 ప్రత్యేక బస్సులు నడుపుటకు ఏర్పాట్లు చేసినట్లు రీజినల్ మేనేజర్ టి. విజయ భాను తెలిపారు. ఈ సంవత్సరం మహాలక్ష్మి పథకం దృష్ట్యా ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా వరంగల్ రీజియన్ అన్ని ఏర్పాట్లు చేశారు. హనుమకొండ నుంచి ఉప్పల్, పరకాల,భూపాలపల్లి, కాళేశ్వరం, నర్సంపేట, మహబూబాద్, తొర్రూర్, జనగామకు కూడా ప్రత్యేక బస్సులు నడపుతున్నామని డిపోలవారీగా ఉప్పల్‌కి 660 బస్సులు, ప్రత్యేక బస్సులు ఉప్పల్ నుండి హనుమకొండకు ఈ సంక్రాంతికి నడుపుతున్నామన్నారు. కొత్తగా ప్రవేశపెట్టబడిన ఎలక్ట్రిక్ బస్సులు కూడా ప్రయాణికుల సౌకర్యార్థం ఉప్పల్ హనుమకొండ రూట్‌లో నడుస్తున్నాయని, ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని ముఖ్య బస్ స్టేషన్ల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రయాణికులకు దిశా నిర్దేశం చేయుటకు సూపర్వైజర్లను నియమించామన్నారు. ఉప్పల్ నుండి ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది కాబట్టి అక్కడ ప్రయాణికుల సౌకర్యార్థం టెంట్లు, షామియానాలు, తాగునీరు సౌకర్యం కల్పించడం జరిగింది. 24 గంటలు ఆఫీసర్లు సిబ్బంది ప్రయాణికుల సేవ కొరకు పనిచేయడం జరుగుతుంది. ఇవే కాకుండా హనుమకొండ నుండి కొత్తకొండకు, వరంగల్ నుంచి అయినవోలు కు, జనగామ నుండి కొమరవెల్లికి జాతర సందర్భంగా పండుగ రోజులలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపబడును. ప్రయాణికులు అందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకొనుటకు సేవలు వినియోగించుకోవాలని ముందస్తు రిజర్వేషన్ల కొరకు **www.tgsrtcbus.in**లో సంప్రదించాలని కోరారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : ఈస్ట్‌జోన్‌డీసీపీ



నవతెలంగాణ-ఆత్మకూరు

ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యాన్ని చేరాలని వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ప్రజలను కోరారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా బుధవారం మండల కేంద్రం నుండి గూడేప్పహడ్‌లోని ఎస్ఎస్ఆర్ హోటల్ వరకు బైక్‌ర్యాలీ సీఐ సంతోష్ ఆధ్వర్యంలో 200 మంది యువకులతో నిర్వహించారు. బైక్ ర్యాలీని డీసీపీ రవీందర్ బెలూన్ వదలగా పరకాల ఆర్డిఓ నారాయణ జెండాఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. యువకులకు పోలీస్ శాఖ తరపున హెల్మెట్లు బహుకరించారు. ఈ సందర్భంగా డీసీపీ ర్యాలీలో పాల్గొన్న అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ నారాయణ, తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్టీసీ రీజినల్ కార్యాలయంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా టీజీఎస్ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానికల్ మాధవరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి ఈవీ శ్రీనివాసరావు , డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్ కేశరాజు భానుకిరణ్, వరంగల్-1 హనుమకొండడిపో మేనేజర్లువంగలమోహన్‌రావు, ధరంసింగ్ పాల్గొన్నారు. 'రక్తదానం ప్రాణదానంతో సమానం' అనే ఉద్దేశంతో ఆర్ టీ సి ఉద్యోగులు ఎంతో ఉత్సాహంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం విశేషం.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు డిఆర్ఎం కేశ రాజు భానుకిరణ్ సిబ్బందిని అభినందించారు. ఈ సహకారానికి అన్ని విభాగాల ఉద్యోగులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీమల్లికార్జునస్వామి వారి బ్రహ్మో త్సవాలకు హాజరుకావాలని కోరుతూ అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణశాఖల మంత్రి కొండా సురేఖను ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, టెస్కా బ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు లు బుధవారం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానప త్రికను అం దించి ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాలు ఈ నెల 11 నుండి 18 వరకు జరగనుండడంతో ఉత్సవాలకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్‌రావు, కిసాన్‌సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటు, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, కత్తి సుధీర్ గౌడ్, పండితులు తదితరులు పాల్గొన్నారు.

10న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 10న వరంగల్ ములుగు రోడ్డు వద్ద నున్న ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు జిల్లాఉపాధికల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. కేఎల్ గ్రూప్‌లో వేర్‌హౌస్ అసోసియేట్స్, సెక్యూరిటీగార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, రిసెప్షనిస్ట్ దాదాపు 50 ఉద్యోగాల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివి 18 నుంచి 25 సంవత్సరాలు ఉన్న యువతీ యువకులు అర్హులని తెలిపారు. విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో ఉదయం 10.30గంటలకు జరుగు జాబ్ మేళాకు హాజరుకావాలని కోరారు. వివరాలకు 7893394393 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

మహిళా దొంగల ముఠా అరెస్టు

- **రూ.8 లక్షల విలువైన బంగారం స్వాధీనం**



నవతెలంగాణ-హసన్‌పర్తి

తాళంవేసిన ఇళ్ల లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న మహిళా దొంగల ముఠాను కాకతీయ యూనివర్సిటీ పోలీసులు బుధవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్టు హన్మకొండ ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన కడమంచి లచ్చమ్మ, తూర్పాటి రాజీ మేరి, పర్వతం కనక లక్ష్మి అనే ముగ్గురు మహిళలు పాత ఇనుపసామాన్లు ఏరుకుంటూ జీవనం సాగించేవారు. ఒకే కుటుంబానికి చెందిన వీరుముఠాగా ఏర్పడి విజయనగర్ కాలనీ, గోపాల్ పూర్, భీమారం ఏరియాల్లో ఇంటికి తాళం వేసిన ఇళ్లను గుర్తించి తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు, నగదును దొంగతనాలు చేస్తుండేవారు. 2024 డిసెంబర్ 31న విజయ్‌నగర్‌కాలనీలో సయ్యద్‌ఆసిఫ్ అనేవ్యక్తి వారి కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి వేరే ఊరుకు వెళ్ళినప్పుడుపై ఈ దొంగల ముఠా ఆ ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోని 17 తులాలు ఆభరణాలు దొంగతనం చేశారు. ఈ సంఘటన జరిగిన వెంటనే కేయూసీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్ రెండు బృందాలుగా ఏర్పడి సీసీ టీవీ పుటేజీల ద్వారా, లోకల్ ఇంటలిజెన్స్ ద్వారా పై నేరస్తులను గుర్తించి భీమారం జంక్షన్ వద్ద మహిళా ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి బంగారు నగలు రికవరీ చేసినట్లు ఏసీపీ తెలిపారు.

ఈ కేసును తొందరగా చేధించిన కేయుసి ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, ఎస్ఐలు రవీందర్, శ్రీకాంత్, సల్మాన్ పాషా, కేయుసి క్రైమ్ సిబ్బందినర్సింగ్ రావు, ఎండీ ఎంఏపాషా, రవి ప్రసాద్ రెడ్డి, జితేందర్, సీసీఎస్ సిబ్బంది అయిన ఎఎస్ఐ శివ కుమార్,హెడ్ కానిస్టేబుల్ నసీమ్, అహ్మద్, కానిస్టేబుల్ లు మధుకర్, చంద్రశేఖర్, రాములు, వెంకన్నలను హనుమకొండ ఏసీపీ అభినందించారు.

ఓసీత్రీ ప్రమాదంలో గాయపడిన అన్వర్ మృతి



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల పరిధి కేటీకే ఓసీత్రీ గనిలో జరిగిన ప్రమాదంలో గాయపడిన వ్యక్తి హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 2న ఓసి -త్రీ ప్రాజెక్టులో మట్టిలోడు అన్లోడ్ చేసి క్వారీలోకి వెళుతున్న వోల్వో టిప్పర్ పొగమంచు కారణంగా ముందు వెళ్తున్న వోల్వో టిప్పర్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గణపురం మండల కేంద్రానికి చెందిన వోల్వో డ్రైవర్ అన్వర్ పాషాకు తీవ్ర గాయాలయ్యాయి. అతనిని చికిత్స నిమిత్తం మొదట స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అన్వర్ మృతితో ఆ పేద కుటుంబం రోడ్డున పడింది. సింగరేణి సంస్థ తగిన ఆర్థిక సహాయం చేసి బాధిత కుటుంబానికి అదుకోవాలని గ్రామస్థులు, సహచర డ్రైవర్లు కోరుతున్నారు.

గట్టమ్మ దేవాలయం హుండీ ఆదాయం రూ.1,93,838

ఆలయ కార్య నిర్వహణ అధికారి బిల్ల శ్రీనివాస్



నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని ములుగు మండలం జాకారం పరిధి గట్టమ్మ దేవా లయంలో బుధవారం ఉదయం 11గంటలకు హుండీ లెక్కించారు. నోట్స్ రూ.1,81,555, నాణేలు రూ.12,283 మొత్తం రూ 1,93,838 ఆదాయం వచ్చిందని పరిశీలకులు ఎస్ కవిత, ఆలయ ఈఓ బిల్లా శ్రీనివాస్, పూజారులు కొత్త లక్ష్మయ్య, ఆర్‌ఐ యుగేందర్‌రెడ్డి, పోలిస్ సిబ్బంది భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లపైనే ఆశలు !

- చివరి దశలో ఇంటింటి సర్వే
- మండలంలో 85శాతం పూర్తి
- దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పేదలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. కాగా లబ్ధిదారులు వాటిని నిర్మించుకుని అందులో నివసిస్తున్నారు. అయితే గ్రామాల్లో పెరుగుతున్న కుటుంబాలతో మరిన్ని ఇళ్లు నిర్మించుకునేందుకు నిరుపేదలు ప్రభుత్వ చేయూత కోసం ఎదురు చూస్తున్నారు. 2014లో తెలంగాణ ఆవిర్భావంతో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. మల్హర్‌రావు మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా కొయ్యూర్ గ్రామపంచాయతీ పరిధి రాఘవపల్లిలో మాత్రమే 40 డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేశారు. కానీ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మల్లారం,తాడిచెర్ల తదితర



గ్రామాల్లో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో లబ్ధిదారులు నిరాశలో ఉన్నారు. ప్రజాపాలనలో మొత్తం 8,935 దరఖాస్తులు రాగా 7,2226 ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తియింది. 6,654 ఆన్ లైన్‌లో నమోదు చేశారు. సర్వే మండలంలో 85 శాతం పూర్తైంది. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూం ఇళ్లు పొందిన లబ్ధిదారులు తప్ప ప్రతీ గ్రామంలో పాత గుడిసెలోనే ఉంటున్నామని పలువురు లబ్ధిదారులు అంటున్నారు. తండ్రి, తాతల కాలం నుంచి పూరి గుడిసెలోనే ఉంటున్నామని చెబుతున్నారు. ఆర్థిక స్థోమత లేక అదే గుడిసెలో నివసిస్తున్నా బీఆర్ఎస్ హయాంలో ఇళ్లు వస్తుందని ఆశపడ్డా రాలేదు. ఇప్పుడైనా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఇందుకనుగునంగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు విధులు కేటాయించడంతో సర్వే చివరి దశకు చేరుకుంది. కానీ ప్రజా పాలన దరఖాస్తుల్లో కొంతమంది పేర్లు గల్లంతు అవ్వడంతో నిరుపేదలు ఆందోళన చెందుతున్నారు. మంథని నియోజకవర్గంలో 3,500 ఇళ్లు మంజూరు కావడంతో గ్రామానికి 10 నుంచి 15 మాత్రమే వచ్చే అవకాశం ఉంది. దీంతో మొదటి విడతలో వ్యవసాయ భూమి లేకుండా, ఇల్లు నిర్మించుకునేందుకు స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత కల్పించడంతో నిరుపేద లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు పెంచుకుంటున్నారు.

పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పాటించాల్సిన నియమాల ప్రకారమే సర్వే కొనసాగిస్తున్నాం. గ్రామంలోని ప్రతీ " వ్యక్తి జీవన విధానం, ఆర్థిక స్థితిగతులను పరిగణలోకి తీసుకుంటున్నాం. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా సర్వే నిర్వహిస్తున్నాం. తప్పుడు సమాచారం అందిస్తే క్రాస్ చెక్ చేస్తున్నాం. అర్హులందరి వివరాలను సర్వేలో నమోదు చేస్తున్నాం. ప్రజలు కూడా నిజాలను మాత్రమే చెప్పాలని కోరుతున్నాం.

-చెలుకల రాజుయాదవ్,

మల్లారం పంచాయతీ కార్యదర్శి

పేర్లు రానివారు దరఖాస్తులు చేసుకోవాలి

ఎంపీడీవో ఎల్ భాస్కర్

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు సర్వే గణపురం మండలంలో 95 శాతం పూర్తి అయిందని ఎంపిడిఓ ఎల్ భాస్కర్ బుధవారం తెలిపారు. మిగిలిన 5శాతం దరఖాస్తు దారులు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన వారు ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇంటి సర్వేలో పేర్లు రానివారు ఈనెల 10వ తేదీలోపు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద సర్వే నమోదు చేసుకోవాలన్నారు.



రహదారి భద్రతా నియమాలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో రవాణాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025 గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. 1.1.2025 నుండి 31.1.2025 వరకు నెల రోజులపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణాపై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి డి శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, డీపీఆర్ఓ ఎండీ రఫిక్, ఎంవీఐ వినోద్ రెడ్డి, ములుగు తహసీల్దార్ విజయభాస్కర్ పాల్గొన్నారు.



రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : డీటీఓ శ్రీనివాస్

నవతెలంగాణ - ములుగు

వాహనదారులు రోడ్ల భద్రత నియమాలను పాటించాలని ములుగు డిటిఓ శ్రీనివాస్ తెలిపారు. జాతీయ రోడ్ల భద్రత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ వద్ద ప్రైవేట్ వెహికల్ ఆటో, టాటా మ్యాజిక్ సభ్యులందరికీ ములుగు డీటీఓ శ్రీనివాస్ బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు. పరిమితికి మించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులు వాహనాలకు సంబందించిన అన్ని పేపర్లు ఉండాలని, అధికారుల సూచనలు ఎప్పటికప్పుడు పాటించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వినోద్ రెడ్డి, రవాణాశాఖ సిబ్బంది, జీపు యూనియన్ ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

అవగాహన పెంచుకోవాలి : ఎస్ఐ కమలాకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజలు వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. బుధవారం మండలంలోని పస్రా, గోవిందరావుపేట, చల్వాయి గ్రామాల్లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, బాలలకు వాహనాలు నడపరాదని సూచించారు. ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలు, జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, ఈ నియమాలు పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

పరిమితికి మించి ప్రయాణించొద్దు : ఎస్సై తాజొద్దిన్



నవతెలంగాణఏటూరునాగారం ఐటీడిఏ

ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని స్థానిక ఎస్సై తాజొద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్, తదితర కూడళ్లలో రోడ్ల భద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణపత్రాలు కలిగి ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి రవాణా చేసినట్లయితే చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించి అధికారులకు సహకరించాలన్నారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాట్సప్ గ్రూపులల్లో వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదన్నారు. ఎవరైనా ఫోన్లు చేసి తమ వ్యక్తిగత బ్యాంకు ఏటిఎం సంబంధిత వివరాలు అడిగితే తెలుపవద్దన్నారు. సైబర్ నేరగాళ్ల ఊబిలో పడి మోసపోవద్దని తెలిపారు. ట్రెయినీ ఎస్సైలు సాయికృష్ణ, మధుకర్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.



ట్రెసా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ములుగు జిల్లా (ట్రెసా) డైరీ, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ మహేందర్ జి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ విజయ్‌భాస్కర్, ట్రెసా అధ్యక్షులు రాజ్ ప్రకాశ్, ప్రసాద్, అనిల్, శ్రీకాంత్, యుగెందర్ రెడ్డి, లాల్ మహ్మద్, కలెక్టర్ కార్యాలయం ఎఒ అల్లం రాజ్ కుమార్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



సౌరశక్తి విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు భూములు గుర్తించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

సౌర శక్తి విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోలార్ ప్లాంట్స్ ఏర్పాటుకు భూ సేకరణ ప్రక్రియపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో రెవెన్యూ, విద్యుత్, డిఆర్డీఏ అధికారులతో సమావేశం నిర్వహించారు.రెవెన్యూ, విద్యుత్తు, డిఆర్డీఏ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ నెల 20 వరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉన్నదని, 17 వరకు పూర్తి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. మహిళా స్వయం సహయక సంఘాల మహిళల ద్వారా సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా నుండి 150 ఎకరాలు ఇవ్వాల్సి ఉందని, ఇప్పటి వరకు 28 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంటు ఏర్పాటుకు 4 ఎకరాల భూమి అవసరం ఉందని, ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, ఇరిగేషన్ భూములను గుర్తించాలని తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, మహిళా సంఘాలను మ్యాచింగ్, బ్యాచింగ్ చేయు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో స్మాల్ అండ్ మైక్రో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయుటకు 5 ఎకరాలు గుర్తించాలని సూచించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు, విద్యుత్ శాఖ డీఈలు, ఎఈలు, డిఆర్డిఏ ఐపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

'భూ పరిపాలనలో నూతన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం'

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం భూపరి పాలనలో నూతన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రైతులు, భూ యజమానుల హక్కుల రక్షణ, భద్రతతోపాటు పలు రకాల సహాయ సహకారాలు అందించేలా ప్రభుత్వం భూ భారతి బిల్లును అమల్లోకి తేనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ భూ భారతి చట్టంపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను అడిగి తెలు సుకున్నారు. రైతులకు భూ సమస్య ఎదురైతే పైసా ఖర్చు లేకుండా ఉచిత సలహాలు పొందేందుకు వీలు కల్పించారని తెలిపారు. భూ వివాదాలకు కోర్టుల చుట్టూ తిరగకుండా జిల్లా స్థాయిలోనే రెండు అప్పీళ్ల వ్యవస్థలు ఉంటాయని, ధరణి స్థానంలో 19 సెక్షన్లతో తెలంగాణ భూ భారతి' ఆర్వోఆర్-2024 బిల్లును ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. వచ్చే సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని, సమస్యలను ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు వివరించారు. అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ. మంగిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



ట్రెస్స డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి

ట్రెస్స డైరీ, క్యాలెండర్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరణ అనంతరం అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్, పి అశోక్‌కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి మంగీలాల్, కలెక్టరేట్ ఏవో ఖాజా మొయినొద్దీన్, ట్రెస్స జిల్లా అధ్యక్షులు మార్క రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ రజాక్, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, మండల గిర్దవర్లు, సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, ఆఫీస్ సబార్డినేట్స్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ చైతన్యం కోసం రచనలు అవసరం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమాజ చైతన్యం కోసం ఆధునిక రచనలు చేయడం అవసరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం భూపాలపల్లి మంజూరునగర్‌లోని ఇల్లందు క్లబ్‌లో జయశంకర్ సారస్వత సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జయశంకర్ సారస్వత సమితి అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య రచించిన శ్రీ మహాసరస్వతీ శతక పుస్తక ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ముందుగా సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పుస్తకావిష్కరణ చేసి మాట్లాడారు. గడ్డం లక్ష్మయ్య ఆధునిక భావాలను వివరిస్తూ శతకగ్రంథం రాయడం అభినందనీయమన్నారు. సామాజిక చైతన్యం కోసం కవులు, రచయితలు, రచనలు చేయడం అభినందనీయం అన్నారు. సమాజంలో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులు, అభివృద్ధిపై రచయితలు, కవులు రచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. యువతరం రచన, సాహిత్య రంగాల పట్ల ఆసక్తి చూపడం లేదని, ఇది మునుముందు పెద్ద ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. యువత సాహిత్యం పట్ల ఆసక్తి పెంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గడ్డం లక్ష్మయ్యతోపాటుఅతిథులుగా పాల్గొన్న సాహితీ వేత్తలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏం రాజేందర్, ఎస్ఓ రాజగోపాల్, సీఎంఓ శ్యామల రమేష్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, కాలేశ్వర ముక్తేశ్వర దేవాలయం సూపరింటెండెంట్ శ్రీనివాస్, శ్రీదేవి, మురళీధర్ శర్మ, వెంకటేశ్వర్లు, కాళేశ్వర ముక్తేశ్వరాలయ ప్రధాన అర్చకులు గోవర్ధన రాజు, పెసర లింగయ్య, కంది శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాస్తులో ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్ణారెడ్డి




నవతెలంగాణ - ములుగు

జిల్లాలో అనేక మంది రైతులకు పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వారికి ఎలాంటి ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదని, కాస్తు కబ్జాలో ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం ఎండి దావూద్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం సాగుకు యోగ్యం కాని భూములకు గుట్టలకు, చెట్లకు రైతుబంధు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామని అసెంబ్లీలో ప్రకటించిందని, అన్నారు. కానీ, ఎవరికి ఇస్తారో ఎవరికి ఇవ్వరో తెలియడం లేదన్నారు. దరఖాస్తు చేసుకోమని చెబుతున్నారని, రెవెన్యూ అధికారులు సర్వే చేసి అర్హులైన రైతులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలిబందు కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12000 ఇస్తామని జనవరి 26 వరకు రూ.6000 ఇస్తామని ప్రకటించి, ఉపాది పనులు 100 రోజులు చేస్తేనే ఇది వర్తింప చేస్తామని చెప్పడం అన్యాయమన్నారు. గ్రామ సభ ద్వారా కూలీలందరిని ఎంపిక చేసి అర్హులందరికి కూలిబందు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి ,రత్నం రాజేందర్, జి వాసు కొప్పుల రఘుపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి గఫూర్ పాషా, సోమ మల్లారెడ్డి, జాగటీ చిన్నాగొంది రాజేష్, దుర్గి చిరంజీవి, తీగల ఆదిరెడ్డి, గుగ్గిళ్ళ దేవయ్య, జజ్జరి దామోదర్, బచ్చుల కృష్ణబాబు, కట్ల నర్సింహ చారి, అలువాల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ పార్టీల చెర నుండి ప్రజలు విముక్తి చెందాలి

- సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ

వివిధ పార్టీల నుండి సీపీఐ(ఎం)లో చేరిక




నవతెలంగాణ-గోవిందరావుపేట

బడా పెట్టుబడుదారులు భూస్వాముల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ చెర నుండి ప్రజలు విముక్తి చెందాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. బుధవారం బీరెడ్డి సాంబశివ ఆధ్వర్యంలో పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై బుస్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొలెపాక మహేందర్ ఆధ్వర్యంలో బుస్సాపూర్ గ్రామ నాయకులు కురసం ముత్తయ్య మంద అశోక్, బుద్దుల పైడి, దేవేందర్, వెంకటేష్, లావణ్య, 10 కుటుంబాలు సీపీఐ(ఎం)లో చేరారు. వారికి పార్టీ జిల్లా కార్యదర్శి సాంబశివ ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సాంబశివ మాట్లాడుతూ బుస్సాపూర్ గ్రామంలో పార్టీ ఇంటి స్థలాల కోసం, పోడు భూముల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. భవిష్యత్తులో అనేక ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. బుస్సాపూర్‌లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. బూర్జువా భూస్వాములకు తొత్తులుగా మారిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు వీడి ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)లో చేరి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్, మండల కమిటీ సభ్యుడు అంబాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- ములుగు జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



నవతెలంగాణ -తాడ్వాయి

అబద్ధపు పునాదుల మీద స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి, స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ములుగు జడ్పీ మాజీ చైర్పర్సన్, బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని మేడారం వనదేవతల సన్నిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బడే నాగజ్యోతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ ఆరు గ్యారెంటీలను ఇస్తామని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. గత సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. పాలన చేతకాని రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను ప్రతి పథకానికి దరఖాస్తులు ఇవ్వాలని, నిత్యం అయోమయానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని కోరారు. ములుగు జిల్లాలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేలా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్లు కాక లింగన్న, రేగ నరసయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దిడ్డి మోహన్‌రావు, మాజీ జెడ్పీటీసీ రామసాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాయం నరసింహారావు, సీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు బాబురావు, శ్రీధర్, మోహన్‌రావు, సీనియర్ నాయకులు శివరాజు, కృష్ణ, శోభన్, వహెద్, నర్సింగరావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల

గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడం కోసం గ్రామ కమిటీలను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. బుధవారం మండలంలోని ముచినిపర్తి గ్రామంలో గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా ఇంగిలి నర్సింగరావు ఉపాధ్యక్షులుగా కంకల రాయకొమురు, గోగుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి: దామెర సాంబయ్య, కార్యదర్శిగా కొంకుల రవి కోశాధికారిగా అబ్బు సాంబ రెడ్డి కార్యవర్గ సభ్యులుగా పెరువాల రాజేందర్, కొంగొండ శీను, దామెర రాయకమురు, అబ్బు తిరుపతి రెడ్డి, యూత్ కమిటీ అధ్యక్షులుగా అన్నారపు రమణకుమార్, ఉపాధ్యక్షులుగా తంగళ్ళపల్లి మస్తాన్‌రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కొంగొండ కార్తీక్ కార్యదర్శిగా కలికోట రాకేష్, కోశాధికారిగా కందికొండ నాగరాజ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు పిట్ట సురేష్, యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

జనగామ

గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com

స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



నవతెలంగాణ-జఫర్‌గడ్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్, మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ.8,300 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. విద్యార్థులు పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల కాకపోవడంతో గత ఐదేళ్లగా నుండి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, త్రిశువుల్, రాహుల్, భారత్, రవళి, ప్రభదీప్, రాజేష్, పర్మేష్ పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడలకు రూ.10వేల విరాళం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని పటేల్‌గూడెంలో నిర్వహించే గ్రామ స్థాయి క్రికెట్ పోటీలకు కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి రూ.10వేల విరాళం బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, డైరెక్టర్ నీలం మోహన్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ చౌదర్పల్లి విజయభాస్కర్, రాజిరెడ్డి, పెండ్లిఅరవింద్, కద్దురి రమేష్ , గోన మైపాల్, కాసర్ల అక్షయ్, దీకొండ గణేష్ , ఎనుముల సందీప్, చెంచు అనిల్ ఉన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-లింగాలఘణపురం

అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన దినసరి కూలీ నక్కపల్లి శంకరయ్య (45) అప్పుల బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఆల్వా బాయి సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, కుమారుడు, కూతుర్లు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

మండలంలోని నెల్లుట్లలో గణేష్ టౌన్‌షిప్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని కుందారం గ్రామానికి చెందిన బైరు అబ్బసాయిలు ద్విచక్ర వాహనంపై జనగామ వెళ్లుతుండగా ఏపీ ప్రకాశం జిల్లాకు చెందిన పి.జయసూర్య కారు వేగంగా వచ్చి ఎదురెదురుగా ఢీకొనడంతో అబ్బ సాయిలుకు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని వెంటనే 108 ద్వారా జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రావణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైకుంఠ ఏకాదశికి అన్ని ఏర్పాట్లు పూర్తి

- దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూరుగుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 10న నిర్వహించబోయే వైకుంఠ ఏకాదశి-వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థాన పాలక మండలి చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండో తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీ బుగులు వెంకన్న ఆలయంలో వైకుంఠ ఏకాదశి శోభ సంతరించుకుందన్నారు. ఈ ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఈఓ లక్ష్మీ ప్రసన్న కోరారు.

బీజేపీ నేత క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ బచ్చన్నపేట

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు రమేష్ బిధుడి వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఎద్దు హరీష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ నాయకులకు మహిళలను కించపరచడం అలవాటుగా మారిందన్నారు. రమేష్ బీధుడి చేసిన వాక్యాలను ఖండిస్తున్నానన్నారు. బిజెపి నేత చేసిన వ్యాఖ్యలను వెనుకకు తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈనెల 12, 13 తేదీల్లో కబడ్డీ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-పాలకుర్తి

యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఈనెల 12, 13 తేదీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నామని యూత్ అధ్యక్షులు ఎడవల్లి సోమేశ్వర్ తెలిపారు. బుధవారం సోమేశ్వర్ మాట్లాడుతూ యువ చైతన్య యూత్ పదకొండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాల మైదానంలో కబడ్డి క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా నిర్వహించే పోటీలను ఉమ్మడి జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ గౌరవ అధ్యక్షుడు మారం శ్రీనివాస్, కార్యదర్శి ఎమకంటి సందీప్, యూత్ సభ్యులు కమ్మగాని శ్రీకాంత్, తండా శివ, గాదేపాక గణేష్, గజ్జి నాగరాజు, బుర్ర భారత్,వనం నరేష్,మచ్చ సాయి ,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.వివరాలకు 7989553593, 7396967526, 8247331076 నంబర్ లను సంప్రదించాలని కోరారు.

కొన్నేను మండలంగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఎన్నో సంవత్సరాల నుండి కొన్నే గ్రామాన్ని మండలంగా చేయాలని వస్తున్న డిమాండ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని కోరారు. 26 గ్రామాలతో అతిపెద్ద మండలంగా ఉన్న బచ్చన్నపేట నుండి 10 గ్రామాలతో కొన్నెను కొత్త మండలంగా చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వారికి హామీ ఇచ్చారు. కొత్త మండలం ప్రతిపాదన స్థానిక జిల్లా ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వేముల వెంకట్ గౌడ్, బండకింది హరిబాబు గౌడ్, చెవిటి ఆనందం, నాయకులు జిల్లెల్ల దయాకర్ రెడ్డి, అంబాలా ఆగయ్య, గుత్తి సిద్ధిరాములు, బత్తిని వెంకటేష్ గౌడ్, బడేకోల్ శ్రీనివాసరెడ్డి, తాటికొండ నరసింహచారి, పిట్టల ఇస్తారి, నాచగోని చంద్రం, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలపై కళాప్రదర్శన



నవతెలంగాణ-లింగాలఘణపురం

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని మద్యం మత్తుతో వాహనం నడపరాదని విధిగా ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వరాదని మంచి ప్రయాణం ప్రతి కుటుంబానికి సంతోషమని సారధి కళాకారులు తమ ఆటపాటలతో వాహనదారులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, టీం లీడర్ పిన్నింటి రత్నం, జనగామ శంకర్, బానోత్ గణేష్, కారుపోతుల సోమయ్య, కేమిటి కనకరాజు, బీజూరి చంద్రశేఖర్, పన్నీరు శ్రీనివాస్, సంజీవ్‌నాయక్, సప్న చామంతి, రంజాన్, బి.పద్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ వాడాలి : ఎస్‌ఐ శ్రవణ్‌కుమార్

కొద్దిపాటి దూరానికి కూడా హెల్మెట్ వాడండి అని ఎస్‌ఐ శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలం లోని నెల్లుట్ల గ్రామంలో వాహన దారులకు, ప్రజలకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన లింగాల ఘనపురం మండల ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కొత్త సంవత్సరాన్ని మంచిపనితో ప్రారంభించండి అని తెలుపుతూ హెల్మెట్ వాడని ఎడల ఫైన్లు తప్పయని హెచ్చరించడం జరిగింది.ఈకార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సీఐ



నవతెలంగాణ-పాలకుర్తి

సైబర్ నేరాల పట్ల విద్యార్థిని, విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలను సైబర్ నేరాల పట్ల మోసపోకుండా చైతన్యం చేయాలని సిఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల సుధా టెక్నో స్కూల్ లో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ అధ్యక్షతన విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గుర్తుతెలియని అపరిచితులు సంచరిస్తే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్లు చేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా వచ్చే ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని సూచించారు. స్మార్ట్ ఫోన్‌లకు వచ్చే లింకులను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదని సూచించారు. ఓటిపి నంబర్ లను ఇతరులకు చెప్పరాదన్నారు. గుట్కా, గంజాయి రహిత సమాజాన్ని నిర్మించేందుకు విద్యార్థిని, విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలపై లైంగిక వేధింపులు చట్టరీత్యా నేరం : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపులు చట్టరీత్యానేరం అని కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా మహిళల, శిశు ,దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసినిలతో కలిసి జిల్లాకలెక్టర్ చట్టాలపై మాట్లాడారు. పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపుల చట్టం-2013 మహిళా సాధికారత, నషాముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మిషన్‌పరివర్తన కింద మాదకద్రవ్యాల నిరోధకచట్టం, బాల కార్మిక చట్టం, పోక్సోయాక్ట్‌లపై జిల్లా, మండల అధికారులు, మహిళా ఉద్యోగులకు అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో, జిల్లా, మండలస్థాయి అన్ని శాఖ ల కార్యాలయాల్లో పనిచేసే మహిళల దృష్ట్యా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీలో ఉండే సభ్యుల పేర్లు, ఫోన్‌నంబర్‌లు ఆయా కార్యాలయాల్లో అందరికీ కనిపించే విధంగా బోర్డుఉండాలన్నారు. అక్కడ పనిచేసే ఏ మహిళ అయినా వేధింపులకు గురి అయితే ఈ కమిటీలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. తద్వారా ఈ కమిటీ విచారణ జరిపి శాఖాపరమైన, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. అలాగే లోకల్ కంప్లయింట్ కమిటీకి ఫిర్యాదు చేయాలంటే జిల్లా మహిళా సాధికారత కేంద్రం (డిహెచ్‌ఈడబ్ల్యు) జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సంప్రదించవచ్చని కోరారు. అదే విధంగా మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181లో కూడా ఫిర్యాదుల కొరకు సంప్రదించాలని వెల్లడించారు. అలాగే మాదకద్రవ్యరహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు.పాఠశాలలు, కళాశాలల్లో వారంలో ఒక రోజు విద్యార్థుల బ్యాగులను తనిఖీ చేయాలని సూచించారు. యువత మత్తుకు బానిస కావొద్దన్నారు. మాదకద్రవ్యాల వ్యసనంతో జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాలను నిరోధించేందుకు నషా ముక్త్ భారత్ లో భాగంగా మిషన్ పరివర్తన కింద ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బీబీఏ స్టేట్ కో-ఆర్డినేటర్ అందె వెంకటేశ్వర్లు, న్యూహోప్ అసోసియేషన్ ఎస్‌ఎల్‌ఎస్‌ఏ కో-ఆర్డినేటర్ పి.శ్రీనివాస్ పనిచేసే చోట మహిళల పై లైంగిక వేధింపుల చట్టం -2013, మాదకద్ర వ్యాల నిరోధచట్టం, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, జౌళిశాఖఅధికారి చౌడేశ్వరి, జీసీడీఓ గౌసియాబేగం, ఇతర జిల్లా, మండల అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి





నవతెలంగాణ-పాలకుర్తి

ఆలయాలను అభివృద్ధి చేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో జరిగిన పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు కళ్యాణ మండపం పనులపై, బమ్మెర శ్రీ పోతన ఆడిటోరియం అభివద్ధి పనులపై, వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణ పనులపై, దేవరుప్పుల మండలం కడవెండి వాన కొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివద్ధి పనులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌లతో కలిసి ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆలయాల అభివృద్ధిలో భాగంగా పెండింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారులకు పెండింగ్ బకాయిలు అందే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఆలయ భూములను ఆక్రమించుకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఆలయం పేరున ఉన్న భూములు ఆలయాలకే ఉండాలని, భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి పూజారి లేదని, పెండింగ్ పనులు పూర్తికాలేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే పూజారిని నియమించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు, కార్తీక పౌర్ణమి వేడుకలు, వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయని బ్రహ్మోత్సవాల వేడుకల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుండి చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. టూరిజం ప్యాకేజీ లో పర్యాటక పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఆలయాలకు ఆదాయ వనరులు పెంచేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి అనుసంధానం చేయడం వల్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం అభివద్ధి చెందుతుందని, పూజారుల సమస్య తీరుతుందని పాలకుర్తి ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే, కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. పాలకుర్తి ఆలయానికి పూర్తిస్థాయి ఈవో లేకపోవడంతో ఆలయ అభివద్ధి కుంటుపడుతుందని, ఇన్చార్జి ఈవో లను కాకుండా పూర్తిస్థాయి ఈవో లను నియమించాలని స్థానికులు కోరారు.

- ఆలయ బకాయిలను 31 లోగా చెల్లించాలి
- బకాయిదారులపై చర్యలు తప్పవు
- క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
- భూములను ఆక్రమించుకుంటే ఉపేక్షించేది లేదు
- పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

బకాయిదారుల ఆస్తులను జప్తు చేస్తాం :కలెక్టర్

ఆలయాల్లో పూజా సామాగ్రితో పాటు, కొబ్బరికాయలు, తలనీలాలు పోగు చేసుకునేందుకు టెండర్లు వేసి బకాయిలు చెల్లించకుండా జాప్యం చేస్తున్న వ్యక్తులపై చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించని వారు టెండర్లలో పాల్గొనకుండా బ్లాక్ లిస్టులో వారి పేర్లను నమోదు చేయాలని సూచించారు. ఈనెల 31 వరకు బకాయిలు చెల్లించాలని ఆదేశించారు. గడువులోగా బకాయిలు చెల్లించకుండా ఆస్తులను జప్తు చేస్తామని స్పష్టం చేశారు. పాలకుర్తి ఆలయం వద్ద అధికారుల కోసం, అర్చకుల కోసం ప్రత్యేక ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేస్తామని తెలిపారు. అధికారులు, అర్చకులపై ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. వల్మిడి ఆలయ భూముల వివరాలను వెంటనే అందించాలని స్థానికులను ఆదేశించారు. బమ్మెరలో చెక్ డాం పనులు ప్రారంభించాలన్నారు.

అనంతరం పాలకుర్తిలో టూరిజం ప్యాకేజీ లో నిర్మించిన కళ్యాణ మండపాన్ని సందర్శించి పరిశీలించారు. పెండింగ్ పనులను సరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయాల అభివృద్ధి సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లు పాల్గొన్నప్పటికీ పాలకుర్తి ఆలయ ఈవో హాజరు కాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవో ఎందుకు అందుబాటులో ఉండడం లేదని ప్రశ్నించారు. వెంటనే నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, ఆర్‌అండ్‌బి డిఈలు పి.రాజేంద్ర,అశోక్, టూరిజం శాఖ డీఈ వెంకటరెడ్డి, పీఆర్ డీఈ రామలింగచారి, తహసిల్దార్లు పి.శ్రీనివాస్, చంద్రమోహన్, మహిపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, కొడకండ్ల ఏఎంసీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, నాయకులు జలగం కుమార్, గడ్డం యాక సోమయ్య, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నీరటి చంద్రయ్య, లోనే శ్రీనివాస్, వాసూరి రవికుమార్, పాలకుర్తి ఆలయ సూపరింటెండెంట్ కొత్తపెల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

దివాలాకోరు రాజకీయాలు మానుకోవాలి : ఎమ్మెలే శ్రీహరి

- అశ్వరావుపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ల సాగునీటి విడుదల



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దివాలాకోరు రాజకీయాలు మాని నియోజకవర్గానికి ఏరకంగా మేలు చేయగలమోనని అన్ని రాజకీయపార్టీలు దృష్టిసారిస్తే బాగుంటుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హితవు పలికారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంతోపాటుగా, రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ ప్రధానకాలువల సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్ని కలిపి ఒకలక్షా 50వేలఎకరాలకు సాగునీరు అందించేందుకు అవకాశం ఉందన్నారు.2003 ఉమ్మడిరాష్ట్రంలో ప్రారంభించబడిన దేవాదుల ఎత్తిపోతలపథకం పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదన్నారు. ప్రధాన కాలువలకు, డిస్ట్రిబ్యూటరీ పంటకాలువలు, లైనింగ్ చేయాల్సిన అవసరముందన్నారు. తద్వారా చివరి భూములకు గోదావరి జలాలు అందించాల్సిన ఉందన్నారు. దేవాదుల ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లాలో 6లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు రూపకల్పన చేయబడిందన్నారు. ప్రస్తుతం 15వేల కోట్ల అంచనాలకు ఈప్రాజెక్టు ఖర్చు చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదన్నారు. గడిచిన పదేండ్లలో ఆశించినస్థాయిలో పనులు జరగకపోగా సాగునీరు అందించుకోలేకపోయమన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కారు రాష్ట్రంలోని ప్రాజెక్టులను 2 కేటగీరీలుగా విభజించి త్వరితగతిన పూర్తిచేయనున్నట్లు చెప్పారు.

ఇటీవల కలెక్టర్, శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి, రిజర్వాయర్ ప్రధాన కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసినట్లు చెప్పారు. 1ఎల్ నుంచి 7ఎల్‌తర్వాత ఇసుక మేటలు వేశాయని, నవాబుపేట వెళ్లాల్సినకాలువలో పూడిక, చెట్లపొదలను తొలగించి లైనింగ్ కోసం ఇటీవల రూ. 148కోట్లు రాష్ట్రప్రభుత్వం మంజూరీ చేసిందని, ఈవేసవిలో పనులు చేపట్టనునట్లు తెలిపారు. కాగా ప్రధానకాలువలకు లైనింగ్ పూర్తితో, సాగునీరు సులువుగా అందేవిధంగా ప్రణాళికను రూపొందించి ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉమ్మడి జిల్లాలో ఎగువ ప్రాంతాలైనా చేర్యాల, పాలకుర్తి, జనగామ, స్టేషన్ ఘనపూర్ ప్రాంతాల్లో సాగునీరు లేక రైతులు పంటలు పండించకుండా పొట్టచేత పట్టుకుని వలస వెళ్తున్నారని ఉద్దేశ్యంతో గోదావరి జలాలతో దేవాదుల ఎత్తిపోతలకు శంకుస్థాపన చేయగా, ఎన్నికలకోసమే తాను తెరపైకి తెచ్చానని కొందరూ అవహేళన చేశారన్నారు.

ఏడు మండలాల్లో ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని, అందరూ సహకరిం చాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఏఎంసి చైర్మన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి, లింగాల జగదీష్ రెడ్డి,చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, పోగుల సారంగపాణి, బెలిదే వెంకన్న, రాపోలు మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, కోళ్ల రవి, నాగరబోయిన శ్రీరాములు, తెల్లాకుల రామక్రిష్ణ, కొలిపాక సతీష్, చింతఎల్లయ్య, కనకం రమేష్, ఇరిగేషన్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రజా ఉద్యమాలు : సీపీఐ(ఎం)

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

భారత కమ్యునిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ (ఎం) పార్టీ బలోపేతానికి గ్రామ,గ్రామాన ప్రజా ఉద్యమాలు చేపడుదా మని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం)పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు తోడెంగల ఐలయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల అవసరం ప్రజలకు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఎర్రజెండా సీపీఐ(ఎం) పోరాటాలతోనే అన్నివర్గాల ప్రజల సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. ఇటీవల జనగామ జిల్లా పార్టీ 3వ మహాసభలు జయప్రదంగా జరిగాయని, సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మహాసభల స్ఫూర్తితో పార్టీని నలుమూలల పటిష్టపరిచేందుకు, పార్టీ గ్రామశాఖల్లో కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. సమస్యలతో సతమవుతున్న ప్రజలపక్షాన సీపీఐ(ఎం) పార్టీగా అండగా ఉండి, సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకష్టాలలో పార్టీ శ్రేణులు భాగస్వాములై గ్రామ స్థాయి నుంచి ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. ఇళ్ళు లేని నిరుపేదలకు ఇండ్లు , అర్హులైన వారికి పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేసేంతవరకు రాబోయే కాలంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలకు పార్టీ మండల కమిటీ సిద్ధమవుతుందని అన్నారు.

ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, సిద్దుల సుదర్శన్, చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, యార మోహన్, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతి ప్రవేశాలకు టీజీఎస్డబ్ల్యూఆర్‌ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో ఖాళీల కొరకు ప్రవేశాలు, టీజీటీడబ్ల్యూఆర్‌ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్‌ఓఈలలో 8వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్‌ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్‌స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్‌ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యాసంవత్సరానికిగాను కామన్ ప్రవేశ పరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ బుధవారం తెలిపారు. ఇందు కోసం దరఖాస్తులను **https://tgcet.cgg.gov.in** వెబ్సైట్ ద్వారా ఆన్లైన్‌లో మాత్రమే సమర్పించాలన్నారు.అలాగే దరఖాస్తులకు ఫిబ్రవరి 1 అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని పేర్కొన్నారు.

మతిస్థిమితం లేని అప్పగించిన సఖి కేంద్రం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో మతి స్థిమితం సరిగా లేని మహిళ మూడు రోజుల నుండి గ్రామపంచాయతీ ఆవరణంలో ఉన్నదని తెలుసుకున్న సఖి కేంద్ర నిర్వాహకురాలు రేణుక సంఘటన స్థలానికి చేరుకొని ఆ మహిళతో మాట్లాడి సఖి కేంద్రంలో వసతి సౌకర్యం కల్పించారు. మహిళ దగ్గర ఉన్న ఆధార్ కార్డుతో కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకుని వారిని పిలిపించి బాధితురాలని కుటుంబ సభ్యులకు బుధవారం అప్పగించారు. నిస్సహాయత స్థితిలో ఉన్న మహిళలు సఖి కేంద్రం అందిస్తున్న సేవలు వినియోగించుకోవాలని, తెలిపారు.

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా కళ్యాణి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణానికి చెందిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణిని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు బుధవారం ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా వంగాల కళ్యాణి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావుకు, జాతీయ అధ్యక్షురాలు అల్కా లంబాకు, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరకు, పట్టణానికి, జిల్లా కాంగ్రెస్ నాయకులకు, చైర్మన్లకు, మాజీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా జనగామ జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడమేగాక స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళల శక్తిని నిరూపించేందుకు కృషి చేస్తానన్నొన్నారు.

టీపీటీఎఫ్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

టీపీటీఎఫ్ విద్యా రంగానికి, సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. టిపి టి ఎఫ్ డైరీ, ప్రభుత్వ ఉత్తర్వుల పుస్తకం, క్యాలెండర్‌లను అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్‌ఎన్. రాజు, అంకుశావళి,బి.లక్ష్మయ్య ఇమ్మడి అశోక్, సిహెచ్.సత్యనారాయణరెడ్డి, ఎ.రాజారెడ్డి, యం.లక్ష్మణ్‌జీ, యు.శ్రీహరి, వై.వజ్రయ్య జే.రాజేందర్, దూడల రమేష్, శేషగిరిరావు, కే.రాజయ్య, కే.మల్లారెడ్డి,గుంటిపల్లి శ్రీనివాస్, యం. గణేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బచ్చన్నపేట : సామాజిక సేవాకార్యకర్త జంగిటి విద్యానాథ్ ముద్రించిన క్యాలెండర్‌ను మండలంలోని చిన్నరాంచర్ల లో మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కళ్లెం రమేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, బెజగం నరేష్, పిన్నింటి బాపురెడ్డి, నూనెముంతల బాపు గౌడ్, మంత్రి ఐలుమల్లయ్య, కాసాల కరుణాకర్, చారి, వెంకట్ నర్సయ్య, భాను, అనిల్ తదితరులు ఆవిష్కరించారు.

ఖాళీ స్థలాలను గుర్తించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, ఎస్డీసీలు, అన్ని మండలాల తహసీల్దార్‌లతో బుధవారం సోలార్ పవర్ ప్లాంట్, ధరణి పెండింగ్ దరఖాస్తులు, రేషన్ షాపులు, తదితర అంశాలపై గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు జిల్లాలో ఖాళీ స్థలాలను గుర్తించాలని, మొత్తం జిల్లాలో గల 77 సబ్ స్టేషన్ లలోని 2 కి.మీ ల పరిధిలో 1 మెగా వాట్ కు 5 ఎకరాల భూమిని గుర్తించాలని, ఈ మేరకు మొత్తం 150 ఎకరాల ఖాళీ భూములను గుర్తించాలని సూచించారు. అలాగే నీటి పారుదల శాఖ పరిధిలో గల ఖాళీ స్థలాలను గుర్తించి మండల, గ్రామాల వారీగా ఎంత భూమి ఉంది అనే పూర్తి వివరాలతో రేపటిలోగా నివేదిక సమర్పించాలని ఎస్డీసీలు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, నీటి పారుదల, విద్యుత్, అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, వాటిల్లోని రిజిస్టర్‌లను, రికార్డుల నిర్వహణను సక్రమంగా, నిత్యం పర్యవేక్షించాలని, అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ గూగుల్ మీట్ లో నీటి పారుదల, విద్యుత్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

5

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్

గురువారం జనవరి 09, 2025 www.navatelangana.com



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం:

నవతెలంగాణ దినపత్రిక-2025 నూతన క్యాలెండర్‌ను బుధవారం స్థానిక ఎస్సై కె.తిరుపతి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజల ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేస్తూ వారి సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ దిన పత్రిక కృషి చేస్తుందన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా, నిజాయితీగా ప్రచురిస్తూ వారి సమస్యల పరిష్కారానికి పత్రికలు ముందుండాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాషా, రజిని, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడండి

- పన్నుల వసూళ్లకు సహకరించండి
- మున్సిపల్ కమిషనర్ కె.నరేష్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ పురపాలక సంఘం పరిధిలో ఉన్న ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కె.నరేష్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన "నవ తెలంగాణ"తో మాట్లాడుతూ మరిపెడ మున్సి పాలిటీ పరిధిలో ఉన్న ప్రజలు ఎన్ని ఇబ్బందులు ఉన్నా బిల్లులు చెల్లిస్తున్న వారికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 23 వేల జనాభా కలిగి, 5,560 ఇండ్లు ఉన్నట్లు తెలిపారు. రూ.కోటి 80 లక్షల పన్నులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. గత సంవత్సరం బకాయి రూ.50 లక్షలు ఉండగా, ఈఆర్థిక సంవత్సరంలో కోటి 10 లక్షల రూపాయలు బకాయి ఉన్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 100 శాతం పన్నుల వసూళ్లకు శ్రీకారం చుట్టామన్నారు. మార్చి చివరి నాటికి 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని టార్గెట్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పాటునందించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామసభతో విద్యార్థులకు అవగాహన

- తహసీల్దార్ సైదులు



నవతెలంగాణ -మరిపెడ

మోడల్ గ్రామసభ లెక్క విద్యార్థులకు పరిపాలన వ్యవస్థలో ఉన్న లోపాలపై అవగాహన కల్పించడంతో పరిపాలనపై పట్టు వస్తుందని మరిపెడ తహసిల్దార్ డి.సైదులు అభిప్రాయపడ్డారు. బుధవారం మండలంలోని వీరారం హైస్కూల్ పాఠశాలలో పాఠశాల విద్యార్థులచే మోడల్ గ్రామసభ ఏర్పాటు చేయగా తహసీల్దార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి పెంపొందిస్తాయన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనిర్మల మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో అభ్యసన పట్ల ఆసక్తి ని పెంపొందిస్తాయని చెప్పారు. ఈకార్యక్రమాన్ని నిర్వహించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు రవిని ఆయన అభినందించారు. అలాగే ఈమాడల్ గ్రామసభలో సర్పంచ్‌గా నవీన్, ఉప సర్పంచ్‌గా హేమంత్, కార్యదర్శిగా శ్రీకాంత్‌లు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు మండల స్థాయి అధికారులుగా వ్యవహరించి అలరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.మధు, పి.జానకి, మల్రెడ్డి, వెంకటయ్య, అనిల్‌కుమార్, వెంకన్న, మధుబాబు, రవీందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) ధర్నాను విజయవంతం చేయాలి

- మండల కార్యదర్శి అలువాల సత్యవతి

నవతెలంగాణ-గార్ల:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని నేడు(గురువారం) ఉదయం 11 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆపార్టీ మండల కార్యదర్శి అలువాల సత్యవతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను, మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని నేడు జరిగే ఆందోళనలో సీపీఐ(ఎం) శ్రేణులు, లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యూపీపీటీజీ) మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్ మహబూబాబాద్‌లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆర్.అశోక్, డి.మంజులాల్, ఎస్.లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారులుగా పాల్గొని నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా బొక్క వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా డి.నగేష్, గౌరవ అధ్యక్షులుగా ఎండీ.రంజాన్‌అలీ, రాష్ట్ర కౌన్సిలర్‌గా మాడిశెట్టి సూర్యప్రకాష్, సహాధ్యక్షులుగా బలరాం, ఎస్.మోహన్ ఉపాధ్యక్షులుగా టి.వీరభద్రం, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎం.మహేశ్వరి, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎస్.దుర్గయ్య, జిల్లా కోశాధికారిగా ఇ.శ్రీధర్ ఎన్నికయ్యారు.

భాషా పండితుల పదోన్నతులకు కృషి చేస్తాం

నవతెలంగాణ-మహబూబాబాద్

భాషా పండితుల పదోన్నతులకు కషి చేస్తానని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర సహా అధ్యక్షులు నాగుల భిక్షపతి అన్నారు. బుధవారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ మహబూబాబాద్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి సూర్యప్రకాష్ అధ్యక్షతన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈసందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షులు నాగుల భిక్షపతి మాట్లాడుతూ 1/ 2005 యాక్ట్ రద్దు చేయించి, నోషనల్ సర్వీస్‌ను తెస్తామని అన్నారు. అదేవిధంగా పదోన్నతులు రాకుండా మిగిలిపోయిన భాషా పండితుల పదోన్నతులకు కృషి చేస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లా బాధ్యులు సొల్లేటి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్స్ భాషలు, భాషా పండితులు సంఘం ఉన్నతికి కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో సీనియర్ ఉమ్మడి మాజీ బాధ్యులు జిక్కి దామోదర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సీహెచ్.హైమావతి, కోశాధికారి ఆర్.అశోక్, డి.మంజులాల్, టి.వీరభద్రం, ఎస్.దుర్గయ్య, ఇ.శ్రీధర్, ఎండీ.రంజాన్‌అలీ, ఎం.మహేశ్వరి, బలరాం, డి.నగేష్, కె.నాగమణి, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీత కిన్నెర మల్లయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ -కురవి



మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, కిన్నెర మల్లయ్యకు ఇటీవల సావిత్రి బాయిపూలే ఎక్సలెంట్ జాతీయ అవార్డు హైదరాబాద్‌లో ప్రధానం చేసిన సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం కురవి మండల ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, టీయూ డబ్ల్యూజే, ఐజేయూ జిల్లా అధ్యక్షులు సీహెచ్.శ్రీనివాస్, తెలంగాణ మాల జర్నలిస్టుల సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమళ్ళ సహదేవ్, మాజీ ఎంపీటీసీ చిన్నం భాస్కర్, బీఆర్ఎస్ కురవి మండల సీనియర్ నాయకులు కొణతం విజయ్, బీఆరెఎస్ సీనియర్ నాయకులు ఇరుగు వెంకన్న, బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మాలోతు సూర్య, మాజీ వార్డు మెంబర్ ఆమెడ మల్లికార్జున్, సీనియర్ పాత్రికేయులు పిడమర్తి ఉపేందర్, పెద్దబోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, ప్రజల మధ్య చిచ్చుపెట్టి విభజించు పాలించు అనే పద్ధతిలో వెళుతోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం సీపీ(ఐ)ఎం జిల్లా కమిటీ సమావేశం ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండి ఐకమత్యంగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అనేకరకాలుగా ప్రజలను విడగొట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆదాని, అంబానీ లాంటి వాళ్ళ వ్యాపారాలకు లక్షల కోట్ల రూపాయల లోన్లమాఫీ, రాయితీల రూపంలో ప్రజాధనాన్ని దోచి పెడు తున్నదని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలకు నిధులు లేవంటోందని విమర్శి ంచారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా ప్రశ్నిస్తే ప్రశ్నించేవారు దేశద్రోహులని కేసులు పెడుతోందఅన్నారు. దీన్ని సీపీఐ(ఎం) పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అమిత్ షా అహంకారానికి నిదర్శనమన్నారు. ఇప్పుడు దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నం చేయడం రాష్ట్ర ప్రభుత్వాల ఉనికిని, ప్రత్యేక అధికారాలను పోగొట్టడానికి తప్ప నిజంగా దేశానికి ఉపయోగం లేదని, మరింత నష్టం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేసే



వనరుల సమీకరణ అవకాశాలు, అధికారాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అధికారాలు కోల్పోతామని ఇది ప్రజలకే నష్టదాయకమని తెలిపారు. అందుకని ప్రజలు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలను ఆయన లేవనెత్తుతున్న డ్రామాలను ప్రజలంతా ముక్త కంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు వెంటనే చెల్లిం చాలని, పెన్షన్లు, రేషన్ కార్డులు, గ్యాస్ సబ్సిడీ, కరెంట్ సబ్సిడీలను వెంటనే అంది ంచాలని కోరారు. రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని ఈసందర్భంగా నాగయ్య డిమాండ్ చేశారు.

- మానుకోట పట్టణ సమస్యలు పరిష్కరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

మహబూబాబాద్ పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ కోరారు. గత టీఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యంతో మానుకోట పట్టణం పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. మహబూ బాబాద్ పట్టణంలో నిరుపయోగం ఉన్న రైతు బజార్ కూరగాయల మార్కెట్ ను వినియోగంలోకి తేవాలని కోరారు. గాంధీ పార్క్‌లో ఉన్న కూరగాయల మార్కెట్‌ను రైతు బజార్‌కు తరలించి గాంధీ పార్క్‌ను సమావేశ వేదికగా నిర్మించాలని కోరారు. నిరుపయోగంగా ఉన్న ఓసీ క్లబ్‌ను స్వాధీనం చేసుకుని స్ట్రీట్ వెండర్స్‌కు కేటాయించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణంలో ప్ర భుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి నెంబర్లు, ఇందిర ఇండ్లు, రేషన్ కార్డులు, విద్యుత్ మీటర్లు ఇవ్వాలన్నారు. మానుకోట ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. మీరు సెంటర్ నుంచి పత్తిపాక వరకు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు మానుకోట శివారులో రైల్వే గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈసమావేశంలో శెట్టి వెంకన్న, గుణగంటి రాజన్న, సూర్ణపు సోమయ్య, అలువాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూముల సమస్యకు ప్రజా ప్రభుత్వంలో పరిష్కారం..



- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్
- మంత్రి పొంగులేటికి వినతిపత్రం

నవతెలంగాణ-మహబూబాబాద్

గత ప్రభుత్వం తప్పిదం వల్ల కొన్నేళ్లుగా వివాదాస్పదంగా మారిన భూముల విషయంలో నియోజకవర్గంలోని ఆలేరు, నారాయణపురం గ్రామ రైతులకు ప్రజాప్రభుత్వంలో ఊరట లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివా స్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఆరైతులకు సంబంధించిన సర్వేనెంబర్ పట్టాదారు కాలంలో ఉన్న అడవి, ఫారెస్ట్ అనే పదాలను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో రైతుల కష్టాలు గట్టెక్కాయన్నారు. పట్టాదారు కాలంలో అడవి, ఫారెస్ట్ అని వస్తుందని సంబంధిత రైతులు తనకు తెలిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో సంబంధిత సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా ఈవిషయమై జిల్లా రెవెన్యూ, అటవీ శాఖాధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అవి పట్టా భూములుగా నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక అందించారని తెలిపారు. నివేదిక ఆధారంగా అడవి, ఫారెస్ట్‌ల పేర్లను తొలగించాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారన్నారు. దీంతో పాటుగా అర్హులైన రైతులకు పట్టాలు జారీ చేయాలని, సంబంధం లేని వ్యక్తుల పేరిట భూములు తారుమారు కాకుండా చూడాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఎలాంటి అవినీతికి తావులేకుండా సమస్యను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు.



దొంగ అరెస్ట్..

- రూ. 26 లక్షల సొత్తు స్వాధీనం
- 24 గంటల్లో కేసును చేధించిన పోలీసులు

నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టపగలు ఒక ఇంట్లో దొంగతనం చేసి రూ.26 లక్షల 50వేల లక్షల రూపాయల విలువ గల నగలు చోరీ చేసిన ఘటనలో పోలీసులు 24 గంటల్లో దొంగను పట్టుకొని సొత్తు రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ తెలిపారు. బుధవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. నరసన్నపేట మండల కేంద్రంలో వీరనాగి సీతారాములు అనే వడ్డీ వ్యాపారి ఇంట్లో ఈనెల 6వ తేదీన పట్టబగలు దొంగతనం చేశారు. బంగారం డబ్బులు చోరీ చేసి పొలం దగ్గర దాచిపెట్టగా పోలీసులు రంగ ప్రవేశం చేసి దొంగను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈఘటనలో పోలీసులు దొంగ వద్ద ఆరు లాకెట్లతో కూడిన నల్లపూసల గొలుసులు, 9 పెద్ద ఉంగరాలు, 12 చిన్న ఉంగరాలు, బంగారం చేతి పట్టీ బంగారపు చైన్, రెండు చెవి చెంప చేరాలు, చిన్న బంగారపు ముద్ద, చెవి కమ్మలు, బుట్టాలు, 8 జతల చెవి బుట్టాలు, 10 జతల చెవికమ్మలు, బంగారపుహారం, ఆకులు చిన్నచిన్న బిళ్ళలు, ఒక పిస్తబిల్ల కలిగిన చిన్న కవర్లు, 28 తులాల బంగారం ఉంటుందని విలువ రూ.14 లక్షలు ఉంటుందని తెలిపారు. అలాగే వెండికి సంబంధించి 24 జల కాళ్ల పట్టీలు, మూడు జతల కాళ్ళ కడియాలు, రెండు జతుల వెండి చంద్రహారాలు, ఎనిమిది మంది మొలతాడులు, అన్నం వడ్డించే గిన్నెలు, రెండు చెంచాలు, ఒక తాళం గుత్తి మొత్తం 4.5 కేజీల వెండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు దీనివిలువ రూ.360000 ఉంటుందని తెలిపారు, అలాగే ఎనిమిది లక్షల 90 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ హతీరాం, ఎస్సై తహర్‌బాబాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే యూటీఎఫ్ లక్ష్యం

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్
- క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -కురవి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2025 క్యాలెండర్‌ను ఉన్నత పాఠశాల కురవిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండీ.వాహిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.యాకూబ్‌లు బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ అధ్యయనం- అధ్యాపనం - సామాజిక స్పృహ లక్ష్యంతో హక్కులు-బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పనిచేస్తుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రభుత్వ బడులను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. గురుకులాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తూ, ఉదయం, సాయంత్రం అల్పాహారం అందిస్తూ సెమి రెసిడెన్షియల్ పద్ధతిలో ప్రభుత్వ బడులను నడపాలని తదనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డీఏ లను ప్రకటించాలని, ఈకుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, ఉపాధ్యాయ



సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.మంజుల, ప్రధాన కార్యదర్శి ఎం.ప్రవీణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు ఎస్.శైలజ, ప్రదీప్, బాలరాజు, రమ్య, లక్ష్మయ్య, శ్రీధర్, మాధవి, యాకమ్మ రామకృష్ణ, అష్మాత్ పాషా, వరప్రసాద్, రాజు, రవీందర్, లక్ష్మి, అమర్‌సింగ్, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి కృషి చేయాలి

- కౌండిన్య సహకార పరపతి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు



గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కౌండిన్య సహకార పరపతి సంఘం ఎంతగానో కృషి చేస్తుందని గోపా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్‌గౌడ్, గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, కౌండిన్య సహకార పరపతి సంఘం అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్‌లు అన్నారు. కౌండిన్య సహకార పరపతి సంఘం-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణ కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద సంఘం సభ్యులతో కలిసి బుధవారం వారు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి. కుంభం మహేష్‌కుమార్‌గౌడ్, కోశాధికారి పరిధిల వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి పెరుమాండ్ల రవిగౌడ్, కౌండిన్య సహకార పరపతి సంఘం గౌరవ సలహాదారులు. మోడెం వెంకన్న గౌడ్, రమేష్‌గౌడ్, దేవేందర్ గౌడ్, ఆడిట్ కమిటీ సభ్యులు పులి ముత్తిలింగంగౌడ్, ఎస్ఎస్‌జీపీఏ అధ్యక్షులు చీకటి అశోక్‌గౌడ్, గుర్రం వెంకన్నగౌడ్, రావుల శోభన్ బాబు, జీఎస్‌పీఎస్ కోశాధికారి బాలగాని నరసయ్య గౌడ్, కోటగిరి కుమార్‌గౌడ్, బోలగాని వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిరపను ఆశిస్తున్న నల్ల తామర పురుగులు





- తీవ్ర ఆందోళనలో మిర్చి రైతులు

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలో సాగు చేస్తున్న మిరప ప్రస్తుతం పూత-కాయ దశలో ఉంది. మిరపలో సాధారణంగా ఆశించే వివిధ రకాల తామర పురుగులలో ఎక్కువగా ఆశించే రకమైన తామర పురుగులు కాని, గత రెండు సంవత్సరాల నుండి మిరపలో కొత్తగా నల్ల తామర పురుగులు ఆశించి మిర్చి రైతులను ప్రతి ఏటా తీవ్రంగా నష్టపరిచేలా చేస్తుంది. ఈనల్ల తామర పురుగులు ప్రధానంగా ఆకుల మీద, పువ్వులలో ఎక్కువ సంఖ్యలో చేరి గోకి, రసం పీల్చడం వలన ఆకులు మాడిపోయినట్లుగా కనిపించడం జరుగుతుంది. ఆకులపై భాగంలో పసుపు రంగుకు మారి, కింది భాగం ముదురు గోధుమ రంగులోకి మారుతుంది. పువ్వులను ఆశించి గోకటం వలన గోధుమ రంగుకి మారి రాలిపోవడం జరుగుతుంది. గోధుమ రంగుకి మారిన పువ్వులు ఎండిపోయి రాలిపోవడం వలన కాయలు వచ్చే సంఖ్య తగ్గిపోయే అవకాశముంటుంది. అదే విధంగా ఈపురుగులు కాయ దశలో ఆశించటం వలన కాయలు గడస బారి, ఇటుక రంగులోకి మారుతాయి. దీని వలన కాయల నాణ్యత తగ్గిపోయే అవకాశముంది. ఈనేప థ్యంలో నల్ల తామర పురుగుల యొక్క ఉనికిని గుర్తించి, తొలిదశలో సకాలంలో సరైన యాజ మాన్యం పద్ధతులు పాటించినట్లయితే, పురుగు ఉధృతిని అధిగమించే అవకాశముంటుంది.

- రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

అధిక నత్రజని ఎరు వులను వేసు కోకుండా, పంటలు సిఫారసు చేసిన మోతాదులోనే ఎరు వులనువేసు కోవాలి. ఈ పురు గులకి కలుపు మొ క్కలు ఆవా సాలుగా ఉం టాయి కా బట్టి పొలం గట్ల మీద ఉన్నకలుపు మొక్క లను ఎప్పటి కప్పుడు నిర్మూలిస్తూ, గట్లను, పొలాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. తామర పురుగులు ఎక్కువగా బెట్ట పరిస్థితులలో, అధిక ఉష్ణోగ్రతలలో వచ్చే అవకాశ మున్నందున మొక్కను బెట్టకు గురి చేయకుండా, ఎప్పటికప్పుడు నీటి తడులను ఇవ్వాలి. దగ్గరి నీటి తడులను ఇవ్వడం వలన మొక్క బెట్టకు గురి కాకుండా, భూమిలో తేమ ఉండడం వలన, పురుగు ఉధృతి తగ్గే ఆవకాశం ఉంటుంది. రైతులు సామూహికంగా నీలిరంగు, జిగురు అట్టలను ఎకరానికి 40-50 వరకు పెట్టుకోవడం ద్వారా పురుగు ఉధృతిని తగ్గించు కోవచ్చు. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు బెవెరియా, బెసియానా లేదా లెకానిసిలియం, లెకాని 5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. వేప సంబంధిత మందలైన 5 శాతం వేపగింజల కషాయం లేదా వేప నూనె పిచికారి చేయడం ద్వారా ఉధృతిని తగ్గించుకోవచ్చు. విచక్షణారహితంగా సిఫారసు చేయని పురుగు మందులు వాడరాదు. వాడిన పురుగు మందులు మళ్ళీ వాడకుండా మందులను మార్చి సిఫార్సు చేసిన మోతాదులోనే మందులను పిచికారి చేయాలి. చివరి అస్త్రంగా సస్యరక్షణ మం దులైన సయా ంట్రా నిలిప్రోల్ 1.2 మి. లీ. లేదా స్పైనో సాడ్ 0.32 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 5 ఎస్.సీ 2 మి.లీ. లేదా ఎ ఫిప్రోనిల్ 80 డ బ్ల్యూజీ, 0.2 గ్రా లేదా ఫిప్రోనిల్ ఇ మి డాక్లోప్రిడ్ 0.2 గ్రా. లేదా ఎని టామి ప్రిడ్ 0.2 - 0.25 గ్రా. లేదా స్పైనటోరం 1మి.లీ. లేదా స్పైరోటే ట్రమాట్ 0.8 గ్రా.లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారి చేయాలని ఆయన సూచించారు.



ఏవో బానోతు రాంజీనాయక్

బీజేపీ నేత రమేష్ భీదూరి దిష్టిబొమ్మ దగ్ధం

- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ- మరిపెడ



వాయినాడ్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ పై బిజెపి నేత రమేష్ బీదూరి చేసిన వివాదా స్పదమైన వ్యాఖ్యలు కాంగ్రెస్, బిజెపి పార్టీలో దుమారం లేపు తున్నాయి. ఈనేపథ్యంలో బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై రమేష్ బీదూరి దిష్టిబొమ్మను డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. బిజెపి డౌన్ డౌన్, పెట్టుబడిదారులకు కొమ్ముగాస్తున్న నరేంద్ర మోడీ గద్దె దిగాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చాగంటి సందీప్ మాట్లాడుతూ ప్రియాంక గాంధీ పై తప్పుడు వ్యాఖ్యలు చేసిన రమేష్ బిదూరిని బిజెపి నుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కే.అఫ్జల్, డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుల్లెట్ వెంకటేష్, నాయకులు ఎండీ.సాజిత్, నాయకులు చిర్ర సునీల్, బానోతు అభినవ్, అవినాష్, కనకం శ్రీనివాస్ , బెల్లం రవి, గడ్డం మల్సూర్, ఎ.రవి, ఎస్కే. అక్బర్ తదితరులు ఉన్నారు.

మహదేవపూర్ బస్టాండ్‌లో ఎలక్ట్రిక్ బస్ ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం బస్టాండ్ వద్ద బుధవారం ఎలక్ట్రిక్ బస్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామెడీ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు, కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ బస్సు వల్ల ప్రయాణికులకు దూర భారం తగ్గుతుందని పేర్కొన్నారు.

మురికి కాల్వను శుభ్రపర్చిన గ్రామపంచాయతీ సిబ్బంది

నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో తసర్ కాలనీలో మురుగు కాలువ శుభ్రపరచాలని బుధవారం నవ తెలంగాణలో వచ్చిన వార్తకు మండల ఎంపీవో ప్రసాద్ గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పన స్పందించారు. బుధవారం మురుగు కాలువను గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రపరిచారు దీంతో ఆ కాలనీవాసులు నవతెలంగాణ కు క తజ్ఞతలు తెలిపారు.



జెన్కో యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లయ్యకు సన్మానం

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న చిలువేరు మల్లయ్య తెలంగాణ యునైటెడ్ జెన్కో యూనియన్(సీఐటీయూ) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బుధవారం ఆయనను కేటీపీపీ ఉద్యోగులు సన్మానించారు. కేటీపీపీలో ఉన్న సమస్యలు పరిష్కారానికి ముందంజలో ఉండాలన్నారు. కార్మికుల ఉద్యోగుల పక్షాన నిలబడి వారి హక్కులు సాధించుకునే వరకు పోరాటం చేయాలన్నారు. విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.



విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ఐటి పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తాడిచెర్ల ఎస్సికాలనిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ నాయకులు కేసారపు సురేందర్, ఇందారపు రాకేష్, గుగ్గిళ్ల రాజకుమార్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం తినడానికి ప్లేట్స్ పంపిణీ చేశారు.భవిష్యత్తులో దుద్దిళ్ళ కుటుంబం ప్రోత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్‌రావు, డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కేశారపు చెంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ చెంద్రయ్య, ఇందారపు ప్రభాకర్, బూడిద చెంద్రయ్య, బండి రణదీర్‌రావు, సురేష్, ప్రాధానోపాధ్యాయులు సదానందం, విద్యార్థులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పాఠశాలగా మహదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాల

నవతెలంగాణ-మహదేవపూర్

విద్యారంగ అభివృద్ధికి విశేష కృషిచేసిన వ్యక్తులు, సంస్థలకు హై బీజ్ టీవీ వారు ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు 2024 అందజేస్తున్నారు. ప్రభుత్వ రంగం నుండి ఉత్తమ పాఠశాలల విభాగాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి మహదేవపూర్ జెడ్పీహెచ్ఎస్ మబాలికల పాఠశాలను ఎంపిక చేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి సరిత బుధవారం తెలిపారు హైదరాబాద్ హెచ్ఐసిసి వేదికగా ఈ అవార్డును ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయబృందం అందుకున్నట్టు చెప్పారు. తమ పాఠశాల రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మడక మధు ఉన్నారు.



సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని కొరికిషాల మోడల్ స్కూల్ విద్యార్థులకు బుధవారం సైబర్ క్రైమ్ పట్ల ఎస్సై ఆశోక్ ఆధ్వర్యంలో ఏఎస్సై రాజేశం అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాల గురించి వివరించారు. అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని, ఎవరికైనా ఇలా సైబర్ నేరస్తులు కాల్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నామని చెబితే నమ్మొద్దన్నారు. వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. వ్యక్తిగత బ్యాంకు డెబిట్, క్రెడిట్ కార్డు వివరాలు, బ్యాంకుకు సంబంధించిన ఓటీపీలు చెప్పద్దన్నారు. రైతు బంధు, రైతు బీమా, రైతు భరోసా వంటి పథకాలకు సంబంధించిన సోషల్ మీడియాలో వచ్చే ఏపీకే యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సారంగపాణి, శ్రీనివాస్, క్రిష్ణకుమార్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు ద్వితీయస్థానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

చిట్యాల మండలంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలలో మండల కేంద్రానికి చెందిన జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల పిడి గుండెల్లి రాజయ్య తెలిపారు. వాలీబాల్ ఆటలో క్రీడాకారులు అందరూ ఐక్యంగా ఆడి రెండవ స్థానంలో నిలవగా బుధవారం సదరు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ఫారెస్ట్ రోడ్డుపై చిగురించిన ఆశలు

మంత్రి ప్రకటనతో స్థానికుల్లో హర్షం

రూ.4.67 కోట్లు చెల్లించాలని అటవీ శాఖ ఉత్తర్వులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు చివరి దశకు చేరు కోవడం, ఈ రోడ్డు నిర్మాణంపై మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ఇచ్చిన ప్రకటనతో ఫారెస్ట్ రోడ్డు నిర్మాణంపై ఆశలు చిగురించాయి. పెద్దతూండ్ల- కిషన్రావుపల్లి ఫారెస్ట్ రోడ్డు నిర్మాణానికి ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి 2025 మార్చిలో శ్రీకారం చుడతామని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. దీంతో ఈ ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తాడిచర్ల నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే ప్రస్తుతం కాటారం మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. తమ ప్రాంతం నుంచి పెద్దతూండ్ల మీదుగా అటవీ ప్రాంతం గుండా రహదారి నిర్మిస్తే సమయంతో పాటు ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. అంతే కాకుండా మంథని నుంచి భూపాలపల్లికి వెళ్లే వారు కూడా ఎంతో వ్యయ, ప్రయాసలకు ఓర్చుకోవాల్సి వస్తుంది. గత ఏడాది తాడిచర్ల- ఖమ్మంపల్లి గ్రామాల మధ్య మానేరు నదిపై వంతెన అందుబాటులోకి రావడంతో దూర భారం తగ్గింది. 2017లో ఖమ్మంపల్లి నుంచి కిషన్రావుపల్లి-భూపాలపల్లి అటవీ ప్రాంతంలోని రహదారి భూపాలపల్లి వరకు 20 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి అనుమతి రాగా 12 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. మిగతా రోడ్డు నిర్మాణానికి అటవీ అనుమతులు రాకపోవడంతో నిర్మాణాన్ని నిలిపివేశారు. రిజర్వ్ ఫారెస్ట్ నుంచి రోడ్డు నిర్మాణానికి మోకాల డ్డిన ఆటవీశాఖ అధికారులు ఎట్టకేలకు ఒక వరుస రహదారి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసింది. మల్హర్ మండలం పెద్దతూండ్ల గ్రామపం చాయతీ పరిధిలోని కిషన్రావుపల్లి నుంచి ఆటవీప్రాంతం గుండా భూపాలపల్లి వన్ ఇంక్లైన్ మైన్ వరకు ఏడు మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపట్టవచ్చని, కాగా ఆ ప్రాంతంలో తాము నష్ట పోతున్న చెట్ల సంపదకు గాను రూ.4.67 కోట్ల పరిహారాన్ని చెల్లించాలని అటవీశాఖ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

తగ్గనున్న దూరభారం..

మంథని నుంచి భూపాలపల్లికి వెళ్లాలంటే కాటారం మీదుగా 60 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి ఉంటుంది. కానీ ఖమ్మంపల్లి- తాడిచర్ల మీదుగా కేవలం 30 కిలోమీటర్లలోనే భూపాలపల్లికి చేరు కోవచ్చు. నిత్యం వందలాది వాహనాలు మంథని మీదుగా సుదూర ప్రాంతం నుంచి వెళుతున్నాయి. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే సగం దూరభారం తగ్గనుండటంతో విద్య వైద్యం మరింత మెరుగు పడనుంది. అలాగే సమయంతో పాటు ఇంధన ఖర్చులు భారీగా ఆదా కానున్నాయి.

రోడ్డు నిర్మాణం చేపట్టాలి

పెద్దతూండ్ల- కిషన్‌రావుపల్లిలో సాధ్యమైనంత త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టాలి. కార్యాలయాలకు, ఇతర అవసరాలకు భూపాలపల్లికి వెళ్లడానికి కొయ్యూరు, నాగులమ్మ మీదుగా భూపాలపల్లికి పోతున్నాం. ఈ రోడ్డు వేస్తే తొందరగా భూపాలపల్లికి వెళ్లొచ్చు.

- అగయ్య, పెద్దతూండ్ల గ్రామం



పౌష్టికాహారాన్ని అందించాలి

నవతెలంగాణ-చిట్యాల

గర్భిణులు, పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్‌వాడీ సూపర్వైజర్ జయప్రద అన్నారు. బుధవారం మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్‌లో అంగన్‌వాడీ టీచర్ రజిత ఏర్పాటు చేసిన సమావేశానికి జయప్రద హాజరై అవగాహన కల్పించారు. ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తేదీలోగా పిల్లలందరి బరువులు ఎత్తులు చూపించుకోవాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని అన్నారు. వయస్సులవారీగా టీకాలు ఇప్పించాలని అప్పుడే పిల్లలు శారీరక, మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అక్షరాభ్యాసం, అన్నప్రాసన, ఆరుపద్ధతుల ద్వారా చేతులు కడిగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిత, ఆయా కోమల పాల్గొన్నారు.



జ్యోతిరావు పూలే పేరు పెట్టాలి

సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వినతి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి యాజమాన్యం భూపాలపల్లి ఎండి క్వార్టర్స్‌లో నిర్మిస్తున్న క్రీడా మైదానానికి మహాత్మ జ్యోతిరావు పూలే పేరు పెట్టాలని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక ఉపాధ్యక్షులు ఎంపీ రావు ఆధ్వర్యంలో బుధవారం ఏరియా జీఎంకి వినతిపత్రం అందించారు.ఎంపీ రావు, సంఘం భూపాలపల్లి ఉపాధ్యక్షులు గడిపి చక్రపాణిలు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఎండి క్వార్టర్స్ సముదాయంలో నిర్మిస్తున్న క్రీడా మైదానానికి బడుగు బలహీన వర్గాల పక్షపాతి, సంఘసంస్కర్త, మహిళా అభ్యుదయవాది అయిన మహాత్మ జ్యోతిరావు పూలే క్రీడా మైదానంగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ లైజన ఆఫీసర్ చంద్ర శేఖర్ , బ్రాంచ్ కార్యదర్శి డి సంజీవ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన మందపల్లి మధునమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం మృతురాలు కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామియాదవ్, కాంగ్రెస్ నాయకులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, సబ్బిడి రమణారెడ్డి, కాటం మధుకర్‌రెడ్డి, బండారి నర్సింగ రావు,తోట స్వామి, తాళ్ల రాజేందర్, గై సుధాకర్, బియ్యని రాజమొగిలి,అడ్వాల మహేష్,శ్రీనివాస్, పర్శ రాజు, కీర్తి రాములు పాల్గొన్నారు.

పేదలకు అండగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నారని లబ్దిదారులు తెలిపారు. మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన జర్పుల పెంగ్ల బాయికి రూ.2,50,000వేల ఎల్‌ఓసీ మంజూరు చేసి ఇప్పించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆస్పత్రి సహాయకులు బుధవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.

కేటీపీపీలో విద్యుత్తు ఉత్పత్తి పునర్ ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో బుధవారం నుండి విద్యుత్ ఉత్పత్తి పునర్ ప్రారంభమైంది. కెటిపిపి రెండో దశ 600 మెగావాట్ల ప్లాంటును 45 రోజులపాటు ఓవరాలింగ్ మరమ్మతు పనులు కోసం విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. 45 రోజులపాటు మరమ్మత్తులు పూర్తి చేసుకుని పుణ ప్రారంభం చేశారు. కెటిపిపి రెండవ దశ 600 మెగా వట్ల విద్యుత్ ఉత్పత్తి పున ప్రారంభం కావడంతో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి డోకా లేకుండా పోతుంది.



కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవికి సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా రెండవసారి ఎన్నికైన గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణను బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకంతో రెండవసారి జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్‌గా సేవలు అందించే అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జిల్లాఅధ్యక్షులు ఐత ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దెబ్బేట రమేష్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, పూల శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొమురయ్య, టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, బీసీ సెల్ నాయకులు బుర్ర శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, చిలుముల రాజమౌళి మొగిలి, రవికుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నికాన్ కెమెరా వర్క్ షాప్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నికాన్ కెమెరా వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ శివ జ్యోతి ఎలక్ట్రానిక్స్ సౌజన్యంతో హనుమకొండలో కొత్త స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా నికాన్ కంపెనీ సింప్‌ఎక్స కంపెనీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో తయారైన నూతన కెమెరాలు వాటి ఉపయోగాలు గురించి వివరించారు. వీటిని వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కోసం ఎలా ఉపయోగించాలో ప్రాక్టికల్ డెమోస్ ద్వారా ప్రదర్శించారు. నికాన్ టెక్నికల్ ట్రైనర్ గఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిజిపివి, డబ్ల్యుఎక్స్ ట్రేడర్ ఇంచార్జ్ శరత్ సాగర్, బాలాజీ, చరణ్, ప్రముఖ మోడల్ లక్ష్మీ వర్క్ షాప్‌ను అలంకరించారు. ప్రముఖ ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, నూతన టెక్నాలజీల గురించి ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందారు.



డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు,భూములకు పరిహారం అందజేయాలి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచర్ల ఓసీపీకి డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు, మిగులు భూములకు పరిహారం, ప్యాకేజీ అందజేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ కోరారు. టిఎస్ జెన్కో సీఎండీ సందీప్ కుమార్ సుల్తానీయాకు బుధవారం హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాడిచెర్ల - 1 కోల్ బ్లాక్ ఓపెన్ కాస్ట్ కు సంబంధించి పెండింగ్ భూసేకరణ సమస్యలు తాడిచెర్ల డేంజర్ జోన్ భూ సేకరణ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్‌రావు, మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, భూ నిర్వాసితులు అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, రాగం సతీష్, తదితరులు ఉన్నారు.



అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన గణపురం

నవతెలంగాణ-గణపురం

అయ్యప్ప మాల ధారణ భక్తులు ఇరుముల్లు కట్టుకొని మకర జ్యోతి దర్శనానికి శబరిమల బయలుదేరి వెళ్లారు. ఉదయం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో వరంగల్‌కు చెందిన కరుణాకర్ గురు స్వామి చేతుల మీదుగా ఇరుముల్లు కట్టుకున్నారు. అనంతరం మహా అన్నదానం భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. బిక్ష కార్యక్రమం అనంతరం డీజే ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులు వెంటరాగా ఇరుముల్లు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా గ్రామ పొలిమేరల వరకు తరలివెళ్లారు. శబరిమల వెళుతున్న 25 మంది అయ్యప్ప మాలధారణ భక్తులకు కుటుంబ సభ్యులు, బంధువులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు యామ సుధీర్, మామిండ్ల క ష?స్వామి గౌడ్ మామిండ్ల మోహన్ గౌడ్ గుర్రం తిరుపతి గౌడ్ స్వాములు ఆవుల కిరణ్ పటేల్ సూర్యదేవర కార్తిక్, మార్క సాయి గౌడ్, లావుడ్య వినోద్, తాళ్లపల్లి హర్షవర్ధన్ గౌడ్, తిప్పని కుశాల్ గౌడ్, చెలుమల్ల ప్రవీణ్, పబ్బ రాకేష్, దుర్గం రోహిత్ తదితరులు ఉన్నారు.

బాధితురాలికి సెల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను బాధితురాలుకు బుధవారం అప్పగించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రానికి చెందిన అంతడుపుల అనుష్క గత కొన్ని రోజుల క్రితం సెల్ ఫోన్ పోగొట్టుకుంది. స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన పోలీసు సిబ్బంది మొబైల్‌ను గుర్తించారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌కు బాధితురాలును పిలిపించి సెల్ ఫోన్‌ను అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

'లక్షల డప్పులు.. వేల గొంతులు' కళాకారుల మహా రథయాత్ర ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ ఆధ్వర్యలో 'లక్షల డప్పులు.. వేల గొంతులు'కళాకారుల మహా రథయాత్ర బుధవారం ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ పోలిట్ బ్యూరో సభ్యులు బొట్టు దయాకర్ మాదిగ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, మున్నూరు కాపు ఉమ్మడి జిల్లా ఇన్చార్జి నరసన్న మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబుమాదిగ, జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాస్ మాదిగ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ, మహదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, మహదేవపూర్ ఎంఎస్పి అధ్యక్షులు జిల్లెల్ల నాగరాజు, సీనియర్ నాయకులు దుర్గయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జాంబవ కుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే, కలెక్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జాంబవకుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు ఆవిష్కరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో ఆవిష్కరణ అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాంబవ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మచ్చ భద్రయ్య, కార్యదర్శి కోడపాక శంకర్, ఉపాధ్యక్షులు కలువాల రాజమౌళి, సలహాదారు కల్లపల్లి శంకర్, కోశాది. కారి పులియాల తిరుపతి, కొడపాక రమేష్ బాబు, విష్ణుపుల్ల మహేష ,పోశం ,కుమారు ,సుధాకర్, శంకర్ ,శ్రీను, బండారి మధు, ఐలన్న తదితరులు ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ , డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎంఈఓ, యుటిఎఫ్ బాధ్యులు ఆవిష్కరిం చారు. యూటీఎఫ్ మండల అధ్యక్షులు పెద్దపల్లి యోగేంద్ర చారి ఉపాధ్యాయులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే పి ఆర్‌సిని అమలు చేయాలని, ఇప్పటివరకు ఉపాధ్యాయులకు పెండింగ్ వివిధ రకాల బిల్లులన్నింటినీ చెల్లించాలని, స్థానికత కోల్పోయిన 317 జీవో బాధితులకు స్థానికత కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి పాముకుంట్ల తిరుపతయ్య, చిట్యాల మండల అధ్యక్షులు యోగేంద్ర చారి, ప్రధాన కార్యదర్శి బండారి సదయ్య, ఉపాధ్యక్షులు బోడ అనిల్ కుమార్, ఎం నవత, కోశాధికారి ఎస్ చిరంజీవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో ప్రభుత్వ జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.తిరుపతి, పిఆర్టీయు టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మానస,శర్మ సవిత,యాకూబ్ పాషా, ఐత మహేందర్, సరిత, రమేష్, శివకృష్ణ, రవీందర్, ఓఎస్ సందీప్ పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

ఎంపీడీఓ శ్యాంసుందర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిడిఓ శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2025 క్యాలెండర్‌ను సూపరింటెండెంట్ సత్యనారాయణ మూర్తితో కలిసి ఆవిష్కరించారు. అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచారహక్కు చట్టం చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకోవాలని అన్నారు. అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగిం చుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని అన్నారు. ఆర్టీఐ యుఎఫ్ కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్‌యాదవ్ మాట్లాడుతూ పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధిహామీ ఎపిఓ హరీష్, సీనియర్ అసిస్టెంట్ మహేందర్, ఉపాధి ఆపరేటర్ నాగరాజు, ఆర్టీఐ సభ్యుడు బూడిద రాజ సమ్మయ్య పాల్గొన్నారు.



మెగా పశువైద్య శిబిరం

నవతెలంగాణ-పర్వతగిరి

రైతులు సెక్స్ సార్టెడ్ సేమెన్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ కనుకుల రాజు తెలిపారు. మండలంలోని అనంతారం గ్రామంలో బుధవారం మెగా పశువైద్య శిబిరం, మేలుజాతి దూడల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన, పాల ఉత్పత్తి పోటీ నిర్వహించారు. ఈ శిబిరానికి పశుగణాభివద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ రఘు బాబు మాట్లాడుతూ కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ కె.రాజు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ముగ్గురు ఉత్తమ పాడి రైతులకు బహుమతులు అందజేశారు. ఈ శిబిరంలో 106 పశువులు రాగా 28 ఎదుకు రానిపశువులకు 46 దూడలకు నట్టల నివారణ మందులు, క్యాల్షియం లవణ మిశ్రమం అందజేశారు. 9 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు 1 కత్రిమ గర్భధారణల 14 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. ఈ శిబిరంలో జేవిఓ అమరావతి, ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కె.రఘువీర్, గోపాలమిత్రులు కుమారస్వామి, ఉపేందర్, లక్ష్మయ్య, పి వెంకటేశ్వర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని చింతనెక్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మౌళిక వసతులను,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పిల్లలకు తాగునీరు, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం కోరారు. అందించాలని మెనూ లిస్టు ప్రకారం విద్యార్థులకు నాణ్యతమైన కూరగాయలతో కూడిన భోజనం అందించాలని శ్రీనివాస్‌నాయక్ సూచించారు. పేద విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ వహించి విద్యార్థులకు నాణ్యత మైన విద్య, భోజన వసతి కల్పించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చెవులపల్లి చలపతిరావు,సొసైటీ డైరెక్టర్ పుల్లూరు బిక్షపతి, వంగ సైలు, గొర్ల మల్లయ్య, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో ఇటీవల్ల చనిపోయిన మాటేటి ఎల్లయ్య కొడుకు అనారోగ్యం కారణంగా మరణించగా బుధవారం నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,బ్రాంచ్ చింతనెక్కొండ అధ్యక్షులు గటిక మల్లయ్య మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నాలుగు వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ దబ్బేట యాలాద్రి, సంఘ సభ్యులు ఆవుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో బుధవారం చిరుకొండ రామక్క మరణించగా వారి కుటుంబ సభ్యులను పర్వతగిరి మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యులు చిదురు తిరుపతి, సీనియర్ నాయకులు చిన్నపెల్లి దేవేందర్, పున్నం రాజు, మహిళ నాయకురాలు శనిగరం శశిరేఖ, యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

దిలీప్‌కు నివాళులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం ఏనుగల్లు గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో అకాల మరణం చెందిన మాసాని దిలీప్ కుటుంబాన్ని బుధవారం ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దిలీప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.



టీపీఎస్ఎఫ్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణంరాజు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి దబ్బేట కృష్ణంరాజు తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. బుధవారం వరంగల్ గ్రీన్ స్వేచ్ఛ ఫామ్ జాన్లో జరిగిన సమావేశంలో పంచాయతీరాజ్ కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నికల్లో కృష్ణంరాజును ఏకగ్రీవం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కల్‌నాయక్ తండా పంచాయితీ కార్యదర్శి గొడిశాల వికాస్‌గౌడ్, జాయింట్ సెక్రటరీగా పాపయ్యపేట పంచాయితీ కార్యదర్శి కత్తెరపల్లి రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఖాదర్‌పేట పంచాయితీ కార్యదర్శి నాసం వీరన్నను ఎన్నుకున్నారు.

ఆలయ ఆభరణాలు ఈవోకు అప్పగింత

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం ఆభరణాలను బుధవారం ఆలయ అభివద్ధి కమిటీ మాజీ సభ్యులు దేవాదాయ శాఖ ఈవో వెంకట్రావు ఇన్స్పెక్టర్ అనిల్‌లకు అప్పగించారు. శివాలయంలోని వెండి కవచములు, ఆభరణాలు, మకరతోకణాలు, శివుని ప్రాణవట్టం, నాగపడిగలు, గోముకి, హారతి పల్లాలు, శథరి, గొడుగు, పూర్ణకుంభ కలశం, దీపపు కుందులు, బంగారు పూతతో చేసిన శివుని రెండు తలల త్రిశూలం, బంగారు పుస్తెలు, మట్టెలు, గొలుసు, ఇత్తడి, తదితర వస్తువులను దేవాదాయ శాఖ అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో ఆలయ అభివద్ధి కమిటీ పూర్వ సభ్యులు డాక్టర్ గోనే జగదీశ్వర్, మండల శ్రీరాములు, బోడకుంట్ల వైకుంఠం, డాక్టర్ మామిడి ఈశ్వరయ్య, పాసికంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ-వరంగల్



మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీనాభివద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సీ ఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలో మూడు ప్రాంతాల్లో 31ఎకరాల స్థలాన్ని ఇప్పటికే గుర్తించామని, 55ఎకరాల భూమి గుర్తించి సంయుక్త తనిఖీలు నిర్వహిస్తున్నామని, మిగిలిన లక్ష్యాన్ని ఈ నెల 20లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్య దేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఎస్ ఈ ఎన్పిడిసిఎల్ మధుసూదన్, డిటీడబ్ల్యూ ఓ సౌజన్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఏనుమాముల మార్కెట్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ కాశిబుగ్గ



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో బుధవారం వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు వచ్చే రైతులు, పనిచేసే దాడువాయి, గుమస్తా వివిధ హమాలీ కార్మికుల ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకొని చాంబర్ ఆఫ్ కామర్స్ వారు హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఏనుమాముల మార్కెట్ కు ప్రతిరోజు 800నుండి వెయ్యి వరకు రైతులు వివిధ సెక్షన్ లో కార్మికులు పనిచేస్తూ పలు ఒత్తిడిలకు గురవుతూ అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించడానికి ముందుకు వచ్చిన మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య శిబిర నిర్వహణకు సహకరించిన వ్యవసాయ మార్కెట్ అధికారులకు కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మాడూరి వేద ప్రకాష్, సిహెచ్ వీరారావు, లింగారెడ్డి సంపత్, రాజేష్ డి కరాని, మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు డాక్టర్ గిరీష్ లోయ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రత్న కార్తీక్ రెడ్డి, డాక్టర్ రోహిణి, డాక్టర్ పూర్ణచందర్ మార్కెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాధికారి డాక్టర్ మల్లేశం, డాక్టర్ రవిరాకుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ జాతి బిడ్డలకు అండగా మెపా

- పల్లె పల్లెకు మెపా పయనం కార్యక్రమం

-మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

నవతెలంగాణ-ఖానాపురం



ముదిరాజ్ జాతి బిడ్డలకు మెపా అండగా ఉంటుందని, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు బుధరావుపేట గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) 'పల్లె పల్లెకు మెపా పయనం' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముదిరాజ్ జాతి బిడ్డలు ఐక్యతగా ఉండి వారి గెలుపుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎక్కువ జనాభా ముదిరాజులే ఉన్నారని, వారి హక్కులు సాధించుకునే దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.విద్య ఉద్యోగ సాధికార కోసం ముదిరాజ్ బిడ్డలు మెపా లో భాగస్వామ్యం కావాలని అన్నారు. చదువే అన్నిటికీ పరిష్కారమని పేర్కొన్నారు. ముదిరాజ్ బిడ్డల అవగాహన కోసమే 'పల్లె పల్లెకు మెపా పయనం' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వారు వెల్లడించారు. ముదిరాజ్ బిడ్డలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం గ్రామంలో ఇటీవల చనిపోయిన చాగంటి వీరయ్య దశదిన కర్మలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో చాట్ల యాకన్న, అప్పాల మాల్సూర్, బోనగిరి రాములు,మత్స్యశాఖ అధ్యక్షులు అప్పాల మల్‌సూర్ ముదిరాజ్, సల్ల యాకన్న, బోనగిరి సురేష్, చాట్ల సారయ్య, అల్లాడి అజయ్, చాట్ల రవి, ములకల యాకయ్య, సల్ల నర్సయ్య, బోనగిరి నర్సయ్య, చాట్ల సోమన్న, సల్ల కొమురయ్య, అల్లాడి గోపాల్,చాట్ల సూర్యయ్య, అల్లాడి అశోక్, నీలం సారయ్య, అరబోయిన ఉప్పలయ్యనీలం మల్లయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.

రమేష్ బీదూరిని బిజెపి నుండి సస్పెండ్ చేయాలి

- పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్

- నల్ల బ్యాడ్జీలతోకాంగ్రెస్ నిరసన

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యురాలు ప్రియాంకగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రమేష్ బీదూరిని బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ డిమాండ్ చేశారు. ప్రియాంకగాంధీపై బిజెపి నాయకుడు చేసిన వ్యాఖ్యలు నిరసిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టేషన్ రోడ్డులోని గాంధీ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఢిల్లీ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాదని తెలిసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిజెపి నాయకులను రోడ్లపై తిరుగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ సీనియర్ నాయకులు సందెల లాజర్, ఎర్రం కమల్, గూడ శారద, పొడిశెట్టి సరళ, రమ్య, విశాల్ బాబు, అమర్, యాకూబ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బీసీపోరు గర్జనను విజయవంతం చేయండి

- బీసీ నాయకుల పిలుపు

నవతెలంగాణ కాశిబుగ్గ



ఈ నెల 19న వరంగల్‌లో బిసి మేధావుల ఫోరం ఆధ్వర్యంలో జరుగుతున్న బీసీ పోరు గర్జనను విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. వరంగల్ నగరంలో బుధవారం జరిగిన సమావేశంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ మహాత్మ జ్యోతిబాపూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, ఎస్-ఎస్‌బిఎం జాతీయ అధ్యక్షుడు కొంగర అనిల్‌కుమార్ మాట్లాడుతూ జనాభాలో 60శాతానికి పైగా ఉన్న బీసీ కులాలకు ప్రాధాన్యత కల్పించకుండా అన్ని రాజకీయ పార్టీలు మోసం చేశాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డెకరేషన్‌ను వెంటనే అమలు చేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. దేశవ్యాప్తంగా సమగ్ర జన గణనలో కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో బీసీలకు వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, ఐత నగేష్ నాయకులు పోలేపాక మల్లేశం, తోట జీవన్, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సేవ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తాసిల్దార్ ముప్పు కృష్ణ ఆధార్ సేవా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఆధార్ అప్డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. 2010 నుండి 2016 మధ్యకాలంలో ఆధార్ చేసుకున్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డు, లేబర్ కార్డు, ఓటర్ ఐడి ఇతర ధ్రువపత్రాలతో ఆధార్ను అప్డేట్ చేసుకోవాలని, పుట్టిన పిల్లలకు కూడా ఆధార్ తీసుకోవాలని తెలిపారు.



ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత అవసరం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధి కారులు పారదర్శకంగా వ్యవహరించాలని వరం గల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారులు ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఇండ్లులేని వారిని, అత్యంత నిరుపేదలకు గుర్తించి, వార్డ్, గ్రామ సభలో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాల న్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పెండింగ్‌లో ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని పిలిపించి వివరాలు సేకరించి సర్వే పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని దూపకుంట, పైడిపల్లి రాయపర్తి, తిమ్మాపూర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయుటకు గాను నియమించిన బందాలు క్షేత్రస్థాయిలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సాయి కళ్యాణ్ జువెల్లరీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని పాతమగ్దుంపురం గ్రామంలోని సాయి కళ్యాణ్ జువెల్లర్స్ బంగారం నగల షాపు నూతన క్యాలెండర్‌ను బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ నగల వ్యాపారి రాయపురి శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, గ్రామ మాజీ ఉప సర్పంచి ననుమాస కర్ణాకర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, పులిశెరు రాజేందర్, నాయకులు బొంత శ్రీనివాస్, కుండే కుమారస్వామి, పోలెపెల్లి భిక్షపతి, షేక్ కయాజ్, వెంకటేష్, రాయపురం, సమ్మయ్య, చెవ్వ వెంకన్న, జోరు వీరయ్యగౌడ్, రాకేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గుడిసెవాసులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి

నవతెలంగాణ-కాశిబుగ్గ

స్టాలిన్‌నగర్ గుడిసెవాసులకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుడిసెవాసులు వరంగల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లివరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి మాట్లాడుతూ స్టాలిన్ నగర్ కాలనీలో సొంత ఇండ్లు లేని పేదలు మూడేండ్లుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులకు ఇచ్చిన ఆధార్‌కార్డు లిస్ట్ ఆధారంగా సర్వే నిర్వహించి పేదలకు ప్రభుత్వం ద్వారా ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు నిర్మించే క్రమంలో మొదటగా గుడిసెవాసులకు అవకాశం కల్పించాలన్నారు. గత ప్రభుత్వాలు పేదలను పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఆదుకొని న్యాయం చేయాలని, లేనియెడల భవిష్యత్తులో ప్రజలందరిని సమీకరించి పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రవిరాకుల ప్రసంగి, జన్ను ప్రవీణ్, పట్టే మొగిలి, సదయ్య, సంపత్, మనిలా, మాలతి, నీలమ్మ, ఇందు, ప్రేమ్, సమ్మయ్య పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేసిన దానికి నిరసనగా బుధవారం బిజెపి నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. తదుపరి పోలీసులు బీజేపీ కార్యకర్తలను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకుడు కర్ర శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉండవలసిన ప్రభుత్వం విచక్షణ రహితంగా వ్యవహరించడం బాధాకరం అన్నారు. బీజేపీ కార్యాలయాలపై, కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి నరేందర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు వాసు, బీజేవైఎం మండలం అధ్యక్షుడు మంచాల సుమన్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మేరుగు శ్రీను, బీజేవైఎం మండల కార్యదర్శి జక్కుల సందీప్, బీజేవైఎం నాయకుడు చిర్ర నాగరాజు, భాస్కర్ అనిల్, రాకేష్ తదిరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులను ప్రోత్సహించదు

మండల యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆసిఫ్

నవతెలంగాణ-చెన్నారావుపేట



భౌతిక దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించదని మండల యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆసిఫ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు, గాంధీభవన్‌పై బీజేపీ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. హైందవ సంస్కృతి, భారతీయ సంస్కృతి గురించి గొప్పలు మాట్లాడే బీజేపీ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు రమేష్ ప్రియాంకగాంధీపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన మాటలు సరికాదన్నారు. ప్రియాంకగాంధీ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీజేపీ నాయకత్వం క్షమాపణ చెప్పాలన్నారు. ప్రియాంకగాంధీకి వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి నాయకత్వంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ ఆధ్వర్యంలో నిరసన, దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలు చేపడుతామని యువజన కాంగ్రెస్ తరుపున హెచ్చరిస్తున్నామన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

8

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

గురువారం జనవరి 09, 2025

www.navatelangana.com

దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని రంగాపురం గ్రామంలో పట్టపగలు ఇంటిని చోరీ చేయడానికి తాళం పగలకొట్టి వస్తువులను దొంగిలించిన ముగ్గురు మహిళలను గ్రామస్తులు పట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మచ్చిక చంద్రమౌళి ఇంటికి తాళం వేసి ఉండగా రోడ్డు ప్రక్కన ప్లాస్టిక్, చెత్త సేకరించేందుకు వచ్చిన మహిళలు తాళం వేసి ఉండడాన్ని గమనించి తాళం పగలకొట్టి ఇంట్లోకి చొరబడి ఇంట్లో వస్తువులను తీసుకెళ్తున్న క్రమంలో గ్రామస్తులు చూసి పట్టుకొని పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు చేరుకొని దొంగలపై కేసు నమోదు చేసుకొని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ముంపు కృష్ణకు బైండోవర్ చేసినట్లు ఎస్సై వి గోవర్ధన్ తెలిపారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామములో మాసాని రవి కుమారుడైన మాసాని దిలీప్ ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట డివిజన్ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ యాదవ్ బుధవారం దిలీప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మక్కజొన్నలో అధిక యూరియా వాడకంతో నష్టాలు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలో ప్రస్తుత యాసంగి సీజన్లో మొక్కజొన్న పంట సాగుకు అధిక యూరియా వాడకంతో నష్టాలు తప్ప ఎలాంటి దిగుబడులు, లాభాలు చేకూరవని నెక్కొండ వ్యవసాయ అధికారి నాగరాజు సూచించారు. యూరియా వాడకంపై ఏవో నెక్కొండ విలేకరులతో మాట్లాడుతూ నెక్కొండలో విస్తీర్ణం 10,825 ఎకరాలుండగా పంట పూర్తయ్యే సమయం వరకు యూరియా 2435 మెట్రిక్ టన్స్ కాగా నెక్కొండ మండలంలో రైతులకు సరఫరా చేసిన యూరియా 1700 మెట్రిక్ టన్స్ మొక్కజొన్న పంటకు చేరిందన్నారు. యూరియా కేవలం నాలుగు నుంచి ఐదు బ్యాగులు మాత్రమే వాడాలని యూరియాను మొక్క మొదల వద్ద పడేలాగా వేయాలన్నారు. పంటకు వాడాల్సిన పూర్తి యూరియాలో పావుభాగం అనగా రెండు బ్యాగులు ఎకరానికి, పంట 20 రోజుల దశ వరకు వాడాలన్నారు. మిగిలిన 3 బ్యాగ్ల యూరియాను పంట దశ 45-50 రోజుల వయసు వరకు వాడుకోవాలని సూచించారు . కానీ ప్రస్తుతం మండలంలో రైతులు ఒక ఎకరానికి 10 నుంచి 15 బ్యాగ్ యూరియాను వాడుతున్నారని మార్కెట్లో యూరియా దొరకకపోవడం అధిక యూరియా వాడకం వలన పంటకు మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించు తీవ్రంగా నష్టపరుచున్నారు. రైతులు మొక్కజొన్న పంటలో డిఏపి, కాంప్లెక్స్ ఎరువులను వాడుకోవడం లేదని కేవలం యూరియాను మాత్రమే వాడుతున్నారన్నారు. పంటలో యూరియా అధిక వాడకం వలన పంట దిగుబడి తగ్గడమే కాకుండా కత్తెర పురుగు వలన రాబోవు సంవత్సరాలలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం తగ్గడానికి అవకాశం ఉందన్నారు. రైతులందరూ మొక్కజొన్న పంటలో సిఫారసు చేయబడిన యూరియా ఎకరానికి నాలుగు నుంచి ఐదు బ్యాగులు మాత్రమే వాడుకోవాలని సూచించారు.

నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

- నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్

నవతెలంగాణ-ఖానాపురం



నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. మండలంలోని మంగళవారిపేటలో బుధవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని హితబోధ చేశారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలపై వేధింపులను నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలి అన్నారు. తనిఖీలో భాగంగా 4బెల్ట్ షాపులను సీజ్ చేసి, సుమారు రూ.8,500 విలువైన ఐఎంఎఫ్ఎల్ మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. సరైన పత్రాలు లేని 21వాహనాలను పట్టుకున్నట్లు వివరించారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులను, నాటు సారాను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో దుగ్గొండి సిఐ సాయి రమణ, నెక్కొండ సిఐ చంద్రమోహన్, నర్సంపేట డివిజన్ ఎస్సైలతో పాటు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

అజాంజాహీ భూములపై విచారణ జరపాలి

కలెక్టర్‌కు కూరపాటి వినతి

నవతెలంగాణ-వరంగల్



అజా జాహి మిల్లు భూములపై న్యాయపరమైన విచారణ జరపాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ కోరారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆజం జాహి మిల్లు కార్మిక భవనాన్ని కూల్చి స్థానిక వస్త్ర వ్యాపారి వ్యాపార భవన సముదాయాన్ని నిర్మించడానికి మరోసారి ప్రయత్నం చేస్తూ వరంగల్ నగర వాసులను విస్మయానికి గురిచేసిందని అన్నారు. పదివేల మంది కార్మికులకు ఉపాధి కల్పించిన వరంగల్ పట్టణానికి ప్రతిష్టాత్మకమైన మిల్లును మూసి వేయడమే కాకుండా భూములను అమ్మి వేయడం చివరికి కార్మికుల భవన భూమి కూడా అన్యాక్రాంతం కావడం వరంగల్‌నగర ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నవని పేర్కొన్నారు. ఆజం జాహీ మిల్లు కార్మికుల భవనానికి సంబంధించిన భూమిని కాపాడాలని, మిగులు భూములను రక్షించాలని జిల్లా మంత్రులకు, ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు కూడా వినతి పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు సుధాకర్, సోమ రామ మూర్తి, వీరమల్ల బాబురావు, కొండ్రెడ్డి మల్లారెడ్డి, పెండ్లి ఉపేందర్ రెడ్డి , మహమ్మద్ బాసు, చందుపట్ల శ్రీలత రెడ్డి,సోమిడి శ్రీనివాస్ , జెండా అంబయ్య ఉన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌ను అందజేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని విశ్రాంత ఉద్యోగుల ప్రతినిధి జూకంటి సత్యనారాయణ, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ జిల్లా అధ్యక్షులు భూక్యా కన్నానాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం వారు మీడియాతో మాట్లాడారు. పాలమూరు జిల్లాలో ఒక ఉద్యోగికి జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రిటైర్డ్ ఉద్యోగుల బెన్ ఫిట్స్‌ను ఈ కుబేర్‌ను వెంటనే రద్దుచేసి ట్రెజరీ ద్వారా బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక ఉద్యోగికి జరిగిన అన్యాయాన్ని అన్నిశాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

నవతెలంగాణ-రాయపర్తి

ప్రభుత్వ కళాశాలలో రాత్రులు ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, పకడ్బందీ నిఘా ఉండడానికి బుధవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన విద్యాభివృద్ధి యువత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ విజయకుమారి ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపక బృందం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రాత్రులు కళాశాల భవనం, ఆవరణం మందుబాబులకు అడ్డాగా మారుతుందని దానిని నియంత్రించేందుకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భద్రత పట్ల జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. హాజరు శాతం తక్కువ ఉన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు విద్యాభివద్ధి యువత అభివృద్ధి పట్ల పూరి స్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుధాకర్, ప్రభాకర్, నాగరాజు, ఉపేంద్ర చారి, సోమయ్య రాజు, రాజేందర్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ఐదో తరగతికి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల్లో ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నెక్కొండ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మమత ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని, ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించే పరీక్షల్లో అర్హత సాధించి సీటు పొంద వచ్చన్నారు. 2025-26 సంవత్సరానికి గాను పరీక్షకు నిర్వహిస్తారని ఫిబ్రవరి ఒకటో తారీఖు నాటికి దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలన్నారు. ఫిబ్రవరి 23న అర్హత పరీక్ష ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా మైనారిటీ అభివృద్ధి శాఖ అధికారి శైలజ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని బుధవారం జిల్లా మైనారిటీ అభివృద్ధి శాఖ అధికారి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ టీజీ సి ఎం ఎఫ్ సి ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని పేద, నిరుద్యోగ, అర్హత, శిక్షణ పొందిన క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద టీజీ సీఎంఎఫ్‌సి, ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణా సంస్థల ద్వారా టైలరింగ్ కోర్సులు, సాధికారత,సాధికారత కోసం వారి నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఉచిత కుట్టు యంత్రాలను అందజేస్తున్న ప్రత్యక్ష లబ్దిదారుల పథకాన్ని ప్రకటించిందని. క్రిస్టియన్ మైనారిటీ మహిళలు తమ దరఖాస్తు ఫారమ్లను టిజిఒబిఎంఎంఎస్ వెబ్ పోర్టల్ ద్వారా ఈ నెల 20 తారీకు (సాయంత్రం 5:30 వరకు) సమర్పించాలని. ఆన్లైన్ దరఖాస్తులను సమర్పించిన తక్షణమే అవసరమైన పత్రాలతో పాటు దరఖాస్తు కాపీని జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి జయశంకర్ భూపాలపల్లి వారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అర్హత ప్రమాణాలు క్రిస్టియన్ మైనారిటీ కమ్యూనిటీకి చెందిన నిరుద్యోగ మహిళలు నిరుపేదలు, విడాకులు, వితంతువులు, అనాథలు, ఒంటరి మహిళలు మాత్రమే అర్హులు.తెల్ల రేషన్ కార్డ్, ఆహార భద్రత కార్డు లేదా రెండూ అందుబాటులో లేనియెడల, ఆదాయ ధ్రువీకరణ పత్రం మాత్రమే అందించాలని, అభ్యర్థి తల్లి దండ్రుల,సంరక్షకుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షల కంటే తక్కువ, పట్టణ ప్రాంతాల్లో రూ. 2లక్షల వరకు ఉండాలి అన్నారు. దరఖాస్తుదారు వయోపరిమితి 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని (వయస్సు రుజువుగా ఓటర్ ఐడి,ఆధార్ కార్డ్) తప్పనిసరి.నివాస రుజువుగా ఆధార్ కార్డ్ తప్పనిసరిగా.ఒక కుటుంబానికి ఇంటికి ఒక కుట్టు యంత్రం ఇవ్వబడుతుందని.అభ్యర్థి తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | జనవరి 09 2025 | www.navatelangana.com

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-బయ్యారం:



సైబర్ జాగృతి దివస్‌ను పురస్కరించుకొని బుధవారం మండలంలోని కొత్తపేట జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలపై స్థానిక ఎస్సై కె.తిరుపతి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ అరెస్ట్‌ల పేరుతో ప్రస్తుత సమాజంలో జరిగే నేరాలపై పూర్తి అవగాహనను విద్యార్థులకు కల్పించారు. సైబర్ నేరాలపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలని, ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంలకు సమాచారం అందించాలని, విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమ శిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. నేరాలు జరిగే పద్ధతిని విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



12న ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-గార్ల:

ఈనెల 12వ తేదీన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐద్వా, డీవైఎఫ్ఐల ఆధ్వర్యంలో స్థానిక బస్‌స్టేషన్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి, అలువాల సత్యవతిలు పేర్కొన్నారు. స్థానిక మంగపతిరావు భవనంలో చింత మౌనిక అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన ఐద్వా మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి యువతీయువకులు పడి సాంప్రదాయక పండుగలకు దూరం అవుతున్నారని, స్మార్ట్ ఫోన్‌లు, కంప్యూటర్‌ల మోజులో పడి సంస్కృత పండుగలను భావితరాలకు అందించడంలో కొంత వెనుకబడుతున్నారని చెప్పారు. ప్రతీ ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే ఈముగ్గుల పోటీలను స్థానిక అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ముగ్గుల పోటీలలో యువతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈపోటీలను జయప్రదం చేయాలని కోరారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, కన్సోలేషన్ బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. ఈసమావేశంలో ఐద్వా నాయకులు కె.సుజాత, ఎస్.ఉమాదేవి, లక్ష్మీ, టి.నాగమణి, పద్మ, కమల తదితరులు ఉన్నారు.

తాగునీటి కుళాయిలు ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు పిల్లలకు తాగునీటి కుళాయిలను మిత్ర ాఁవాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించినట్లు మిత్ర వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కటిక రెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈప్రారంభోత్సవంలో శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదు వుతున్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలంటే సాధ్యపడని పని కనుకనే సామాజిక బాధ్యతగా మేము అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మిత్రా వాకర్స్ గౌరవ సలహాదారు అండ్ పీఆర్‌టీవో జిల్లా అధ్యక్షులు సంక బద్రినారాయణ, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి , కోశాధికారి శ్రీనివాసులు అసోసియేట్ అధ్యక్షులు కేదాసు వాసుదేవ్, మాడిశెట్టి సూర్యప్రకాష్, ఎం.ప్రసాద్‌రెడ్డి, దేశబోయిన రామ్మూర్తి, శ్రీరామోజు, రామారావు ఎం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మెగా పశువైద్య శిబిరం

నవతెలంగాణ-గార్ల:

పశుగాణాభివృద్ధి సంస్థ ఖమ్మం పశువైద్య జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గోపాలపురం గ్రామంలో బుధవారం మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల పశువైద్యాధికారి వి.సురేష్ కుమార్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యకణాల వలన 90 శాతం కంటే ఎక్కువ మేలు జాతి ఆడ దూడలు పుట్టి మందలో ఆవులు, గేదెల సంఖ్య పెరిగి రైతులకు పశుపోషణ లాభసాటిగా మారుతుందని తెలిపారు. ఈశిబిరంలో 122 పశువులకు గర్భకోశ చికిత్సలు, 86 పశువులకు సాధారణ చికిత్సలు, 65 దూడలకు నట్టల నివారణ మందులు, 5 పశువులకు కృత్రిమ గర్భధారణ చేశారు. గ్రామంలో మేలు జాతి దూడల ప్రదర్శన చేశారు. అనంతరం గ్రామంలో పాలపోటీలలో విజేతలుగా నిలిచిన రైతులకు బహుమతులు అందజేశారు. ఈవైద్య శిబిరంలో ముల్కనూరు డోర్నకల్ పశువైద్యాధికారులు శ్రావణ్ కుమార్, నాగేశ్వర్‌రావు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ సురభి నర్సింహారావు, గోపాలమిత్రలు సంజీవ్, రవి, నగేష్, లక్ష్మణ్, పశువైద్య సిబ్బంది శేఖర్, చందులాల్, మైక్రోలాబ్స్ కంపెనీ ప్రతినిధులు శంకర్, నవీన్‌లు రైతులు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక మానసిక స్థాయిని పెంపొందిస్తాయి

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డి
- విజేతలకు బహుమతుల ప్రధానం..

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్:



మండలంలోని హరిపిరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడోత్సవ బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి ముఖ్యఅతితిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక స్థాయిని పెంపొందిస్తాయన్నారు. హరిపిరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడోత్సవ బహుమతి ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి విజేతలైన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి పొందిన జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. విజేత జట్లకు అభినందనలు తెలియజేసి వారి కృషిని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తునం శ్రావణ్, రావుల కిషన్‌రెడ్డి, చెవిటి సుధాకర్, గ్రామ పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, క్రీడా సంఘం సభ్యులు, క్రీడాభిమానులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి రేణుకకు ఆర్థిక సాయం

- ఎన్ఎఫ్‌హెచ్‌సీ ఫౌండేషన్ సహకారం
- రూ.12వేలను అందజేసిన ధరావత్ మోతీలాల్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోని సప్పిడిగుట్టతండాకు చెందిన నిరుపేద గిరిజన విద్యార్థిని సపావత్ రేణుక చదువులో ముందుకు సాగేందుకు నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ (ఎన్ఎఫ్‌హెచ్‌సీ) పునాదిగా నిలిచింది. రేణుక తండ్రి అనారోగ్యంతో మరణించిన తర్వాత, ఆమె తల్లి రోజువారీ కూలి చేసి కుటుంబాన్ని పోషిస్తున్నప్పటికీ కాలేజీ ఖర్చులు భరించలేకపోయారు. ఈ పరిస్థితిని గుర్తించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మోహన్ సైంటిస్ట్, 2023 నుండే రేణుకకు తమ మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. రేణుక ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ అగ్రికల్చర్ 3వ సంవత్సరం చదువుతున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త కావాలని కలగన్న రేణుకకు ఆ కల సాకారం చేసేందుకు ఫౌండేషన్ తన సహకారం అందిస్తోంది. దాత ధారావత్ మోతీలాల్ ఈ సంవత్సరం సెమిస్టర్ కోసం కాలేజీకి అవసరమైన రూ.12వేలను, అమెరికాలో నివసిస్తున్న తెలంగాణ వాసి ధారావత్ మోతీలాల్ స్వర్గీయ తన తండ్రి ధారావత్ భావుసింగ్ స్మృతిలో దానం చేశారు. ఈ మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేశారు. గత రెండేళ్లలో మోతిలాల్ మొత్తం రూ.31,500 రేణుకకు సాయం చేశారు. ఫౌండేషన్ ఇప్పటివరకు రేణుకకు రూ.60,000 ఆర్థిక సహకారం అందించినట్లు మోహన్ తెలిపారు. ఎన్ఎఫ్‌హెచ్‌సీ ఫౌండేషన్ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆర్థికంగా సహకరించడంలో ఎప్పుడూ ముందుంటుంది. రేణుకలాంటి విద్యార్థులు తమ విద్య పూర్తి చేసి మంచి భవిష్యత్తు నిర్మించడమే ఫౌండేషన్ లక్ష్యం. అందరూ కలిసివస్తే మరింత మంది పేద విద్యార్థులకు సహాయం చేయగలమని మోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి

టీపీటీఎఫ్ వినతిపత్రం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వర్తించిన,ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇంత వరకు రెమ్యు నరేషన్ చెల్లిం చ లేదని, ఇప్పటికైనా జా ప్యాన్ని నివా రించి తక్షణమే రెమ్యూనరేషన్ చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు. బుధవారం టీపీటీఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ తక్షణమే చెల్లించాలని, అలాగే డ్యూటీ సర్టిఫికెట్లు ఇప్పించాలని కేసముద్రం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహరాజు, కార్యదర్శి వీసం నర్సయ్య, ఉపాధ్యాయులు రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



నరేష్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ పరామర్శ..

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని గురిమళ్ళ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు. ఊకే నరేష్ ఇటీవల మృతి చెందగా బుధవారం వారి కుటుంబాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియనాయక్ పరామర్శించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాత గణేష్, సొసైటి వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వజ్జా భద్రయ్య, మాజీ సర్పంచ్ తాటి వెంకన్న, నాయకులు నిమ్మల రామారావు, నిలారపు సంపత్, నర్సు, లచ్చు, రమేష్, పటేల్ లక్ష్మయ్య, ధర్మరాజు, వసుమతి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు లింగయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో తెల్లబోయిన లింగయ్య అనే రైతు మిరప వ్యవసాయ క్షేత్రంలో రైతు ప్రదర్శన క్షేత్రంను బుధవారం నిర్వహించారు. ఈప్రదర్శన క్షేత్రంలో డిస్ట్రిబ్యూటర్ శ్రీరామ సీడ్స్- తోట మహేందర్, కంపెనీ ప్రతినిధులు టీఎస్ఎం చెన్న శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉప్పలపాడుకు చెందిన తెల్లబోయిన లింగయ్య మోతి-009 తాయో సీడ్స్ కంపెని కొత్త రకం మిర్చి విత్తనాలతో సాగు చేసి అధిక దిగుబడి వచ్చే విధంగా పండించాడని, ఈ సందర్భంగా ఆ రైతును ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏలు ముద్దోజు విజయ్, ఉపేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రాహుల్ చంద్రవర్మకు వీడ్కోలు సన్మానం



నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం తహసీల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తు బదిలీపై ఏటూరునాగారం మండలంకు వెళ్తున్న నాయబ్ తహసీల్దార్ రాహుల్ చంద్రవర్మకు వాజేడు తాహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ తన సిబ్బంది ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, గిర్ధవర్ కుమార స్వామి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు యజమాని సమ్మిరెడ్డి దాతృత్వం



నవతెలంగాణ - ములుగు

మృతురాలి కుటుంబానికి రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి సాయం అందించి ధాతృత్వాన్ని చాటుకు న్నాడు. ములుగు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల దేవక్క ఇటీవల మరణించారు. శ్రీ వెంకటసాయి రైస్ మిల్లు యజమాని, ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పల్లేపాటి సమ్మిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం శ్రీ వెంకటసాయి రైస్ మిల్లు సూ పర్వైజర్ మహేష్ మృతురాలి కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యం అందించారు. మహేష్ వెంట శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.



మహిళా సాధికారతే

ప్రభుత్వ లక్ష్యం

1000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు

త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

రాష్ట్ర ఉప. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు..త్వరలో టెండర్లు ఖరారు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధనశాఖ, గ్రామీణ అభివ ద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిందన్నారు. జిల్లాల వారీగా భూమి సేకరణ ప్రక్రి యను వేగవంతం చేయాలన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు కనీసం ప్రతి జిల్లాలో 150 ఎకరాలు గుర్తించి నివేదికలు అందిం చాలని ఆదేశించారు. అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తే భూముల్లో సోలార్ ప్లాంటు ద్వారా బోర్లు వేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి నియోజకవ ర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి కుసుమ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని రైతులను చైతన్యం చేయాలని ఆదేశించారు. రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు. కాగా ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటివరకు 28 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా 122 ఎకరాలను గుర్తించి నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, డిఆర్డిఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎం కుసుంను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పోచం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం సమావేశపు గదిలో పీఎం కుసుం పథకంపై పెసా మొబిలైజర్లకు అవగాహన కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 4వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లను పెట్టేందుకు పక్కా ప్రణాళికను కేంద్రం చేప డుతుందన్నారు. 4 ఎకరాలు కలిగి ఆర్ఓఎఫ్ఆర్ పట్టా లేదా రెవెన్యూ పట్టా కలిగిన రైతులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ భూములు సబ్ స్టేషన్‌కి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండాలన్నారు. 25 సంవత్సరాలపాటు లీజుకు తీసుకొని అట్టి భూములకు ఎకరానికి సంవత్సరానికి రూ.12500 చెల్లించడం జరుగుతుందన్నారు. భూమిలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పుతారని అన్నారు. ఈ పథకంపై ఆసక్తి కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ లేదా రెవెన్యూ పట్టా కలిగిన రైతులు మరిన్ని వివరాల కోసం ఐటీడీఏ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏఓ రాజ్‌కుమార్, ఏటీడీఓ క్షేత్రయ్య, తహశీల్దార్ జగదీశ్వర్, ఎస్ఓ సురేష్‌బాబు, ఆర్ఓఎఫ్ఆర్ డీటీ అనిల్, ట్రాన్స్కో ఏఈ అశోక్ పాల్గొన్నారు.



బీజేపీ నేతపై కేసు నమోదు చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్

నవతెలంగాణ -తాడ్వాయి

మహిళా నేతలైన ఎంపీ ప్రియాంక గాంధీ వాద్ర పై బిజెపి నేత రమేష్ బిదురి అనుచిత వ్యాఖ్యలు చేశాదని, దాన్ని తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని, వెంటనే అతనిపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ అన్నారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో నిరసన తెలిపి ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకులు మతవిద్వేషాలు రెచ్చ గొడుతున్నారని విమర్శించారు. ఎంపీ ప్రియాంక గాంధీపై బీజేపీ నాయకులు రమేష్ విట్టోరి వ్యాఖ్యలు యావత్ మహిళల్లోకానికి సిగ్గుచేటని అన్నారు. రమేష్ బిట్టూరిని బిజెపి పార్టీ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలోని బిజెపి నాయకులు సీతక్క ఫ్లెక్సీలను చింపుతూ గుండాలుగా ప్రవర్తిస్తూ ఆనందం పొందుతున్నారని అన్నారు. వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తాడ్వాయి మండల పోలీస్‌స్టేషన్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రేం పటేల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, మాజీ సర్పంచ్ సునీల్ దొర, ముజఫర్ హుస్సేన్, మాజీ చైర్మన్ పాక సాంబయ్య, డైరెక్టర్లు జగదీష్, నాయకులు నారాయణ బండారి చంద్రయ్య, పాక రాజేందర్, ఆలేటి జైపాల్ రెడ్డి, భూపతి జనార్ధన్, జాజ శివ, సదానందం, నారాయణ పులి రవి గౌడ్, రమేష్, నర్సింగరావు, కోరం నందు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలపై బీజేపీ నాయకుల గుండాగిరి

జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు చించెయ్యడం దుర్మార్గమైన చర్య అని జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ములుగు పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి మహిళలంటే గౌరవంలేదని విమర్శించారు. దేశం కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలను చేసిందని, అలాంటి గొప్ప కుటుంబాలకు చెందిన వ్యక్తుల గురించి సంస్కారహీనంగా మాట్లాడడం ఎంత వరకు సమంజసమన్నారు. బీజేపీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలు యావత్ మహిళా లోకానికే అవమానకరంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి మహిళలు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు బిజెపి నాయకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి మరొకసారి పునరావ తం అయితే బిజెపి నాయకులను ములుగు సెంటర్ లో బట్టలు విప్పి కొట్టుతామని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్సర్ ఖాన్,కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్,జిల్లా నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డాగ్ స్క్వాడ్ తనిఖీలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన కమలాపురం గ్రామంలోని పలు దుకాణ సముదాయాల్లో బుధవారం మంగపేట పోలీసులు స్పెషలిస్ట్ డాగ్‌స్క్వాడ్‌తో ప్రత్యేకంగా తనిఖీలు చేశారు. ఈ సందరేగా సెకండ్ ఎస్ఐ ఎం సురేష్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ వంటి ప్రమాదకర మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా, వాటి అమ్మకాలకు అనువైనవిగా అనుమానించే పలు పాన్ డబ్బాలను, కిరాణా దుకాణాలను తనిఖీ చేసినట్లు వెల్లడించాడు. యువతను పెడతోవ పట్టించి కుటుంబాలను చిన్నాభిన్నం చేసే మత్తు పదార్థాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారస్తులు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలన్నారు. డ్రగ్స్, గంజాయి విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని తెలిపారు. ప్రొహిబిషన్ ఎస్సైలు మహేష్, శ్రీకాంత్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా ఇర్సవడ్ల వెంకన్న జన్మదినం

నవతెలంగాణ -ములుగు

ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో బుధవారం కేక్ కట్ చేపించి ఘనంగా నిర్వహించారు. వెంకన్నకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



తాడ్వాయిలో వెంకన్న జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలో ఏటూర్‌నాగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తాడ్వాయి మండల ఎస్టి సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వడ్డెర సంఘం స్టేట్ సెక్రటరీ తుర్క వీరబాబు, కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మర్రి నరేష్ లు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం శాలువాతో సన్మానం చేసి, ఇర్సవడ్ల వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓర్సు రామారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్టీయూ-2025 జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

వాజేడు ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ - ములుగు

2025 నూతన సంవత్సరానికి సంబంధించి ఎస్టీయు జిల్లా క్యాలెండర్ ను వాజేడు ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం టీచర్ సమస్యల కోసం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియుజిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి గోవర్ధన్, చిచ్చడి గోవర్ధన్, వాజేడు మండల అధ్యక్షులు పి నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి రవి చందర్ వెంకటాపురం బాధ్యులు రామారావు, రమణయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో నడుపుతున్న బిట్స్ స్కూలు రెండు బ్రాంచీలు వేరే ఇంటి నెంబర్‌లో తరగతులు నిర్వహిస్తున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దిలీప్ కి వినతిపత్రం అందచేశారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సాదు రాకేష్, డీగొండ భరత్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బిట్స్ రెండు బ్రాంచీలు పర్మిషన్ తీసుకున్న ఇంటి నెంబర్ కాకుండా వేరే నంబర్లలో నిర్వహిస్తున్నారని ఆరోపించారు.ఇందులోనే 1200 విద్యార్థులను విద్యను అభ్యర్థిస్తున్నారనీ, ఇది ఎలా సాధ్యమవుతుందన్నారు. కనీసం విద్యార్థులు టాయిలెట్స్ కూడా సరిగ్గా లేవన్నారు. స్కూల్ సేఫ్టీ లేదని, ట్రైనింగ్ టీచర్స్ లేరని, సానిటేషన్ సరిగ్గా లేదని,విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మోరె లక్ష్మణ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



తక్కళ్ళపల్లి రామారావుకు బీఆర్ఎస్ నివాళి

నవతెలంగాణ - ములుగు

బీఆర్ఎస్ ములుగు మండలం కొత్తూరు గ్రామ అధ్యక్షులు తక్కళ్ళపల్లి రామారావు గత నెల 29న గుండె పోటుకు గురై అకస్మాత్తుగా మృతి చెందాడు. జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను నాయకులను ఎల్లవేళలా కంటికీ రెప్పల కపాడుకుంటమని అన్నారు. ఇట్టి ఆర్థిక సహాయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్,మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ ఇతర నాయకులతో కలసి రామారావు కుటుంబ సభ్యులకు అందజేశారు. వేల్పురి సత్యనా రాయణరావు, మసిపెల్లి సత్యనారాయణ, దేవర నేని సత్యనారాయణ, వెంకట స్వామి, లింగంపెల్లి సంపత్ రావు,రవీందర్ నాయక్, కవం పెల్లి బాబు,చెన్న విజయ్, అనుముల సురేష్,గడ్డ మీద భాస్కర్, బైకానీ ఓదెలు,ఎండి అంకుస్,దేవేందర్ రావు, రవీందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేయాలి

నవతెలంగాణ-మంగపేట

ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్‌ను రద్దు చేసి తమ బిడ్డలకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామ ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రాథమికోన్నత పాఠశాల ముందు బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన అకినేపల్లి మల్లారం పాఠశాలలో పనిచేయడానికి ఇష్టపడని కొంతమంది ఉపాధ్యాయులు తమకు అనుకూలమైన ప్రాంతంలో పని చేయడానికి అక్రమ డిప్యూటేషన్లు పొందారని ఆరోపించారు. ఉపాధ్యాయులు తమకు ఇష్టం వచ్చినట్లు డిప్యుటేషన్ పై వెళితే తమ పిల్లలకు చదువులు ఎవరు చెబుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులు స్పందించి అకినేపల్లి మల్లారం ప్రాథమికోన్నత పాఠశాల నుండి డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను రద్దుచేయాలని, పిల్లల చదువులు సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లైబ్రరీ మెటీరియల్ ఇవ్వాలి

కాంగ్రెస్ కన్నాయిగూడెం మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు

నవతెలంగాణ - ములుగు

కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రంథాలయ సంస్థ బిల్డింగ్ లో లైబ్రరీ మెటీరియల్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు కోరారు. ములుగు జిల్లా గ్రంథాలయాలా సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. జిల్లా గ్రంథాలయల చైర్మన్ రవి చందర్ స్పందించి మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళి లైబ్రరీ మెటీరియల్ ఏర్పాటు చేసి దానికి ఇంచార్జిని నియమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ, ఇస్సార్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ ఒడ్డి, కన్నాయిగూడెం మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావిరి రాంబాబు, కంచె రమేష్, తదితరులు పాల్గొన్నారు.



సబ్బిడికుంట పనులను ప్రారంభించాలి

మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

నవతెలంగాణ-గణపురం

జిల్లాలో 2023 జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు గణపురం మండలం కర్కపల్లిలో పూర్తిగా దెబ్బతిన్న సబ్బిడికుంట (ఉడుగుల కుంట) పనులను ప్రారంభించాలని గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ సబ్బిడికుంట కొట్టుకపోయి 20 నెలలు అవుతోందని, గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిధులు కేటాయించినా ఇప్పటివరకు వరకు మరమ్మత్తులు చేయక పోవడం విడ్డురమన్నారు. రైతులపై ప్రభుత్వం ఇంత చిన్నచూపు సరికాదని, సుమారు రూ.80 లక్షల నిధులతో టెండర్ అయినప్పటికి పనులు ప్రారంభించడంలో జాప్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

నేడు ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 16వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నేడు(గురువారం) నిర్వహించనున్నట్లు ఉపాధిహామీ మండల ఎపీవో హరీష్ బుధవారం ఒకప్రకటలో పేర్కొన్నారు. మండలంలోని 15 గ్రామాల్లో ఎప్రిల్ 1, 2023 నుంచి మార్చి31, 2024 వరకు ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులు, మెటీరియల్ సంబంధించిన పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీలు వారం రోజులపాటు చేపట్టినట్లుగా చేయనున్నట్లుగా చెప్పారు. ఇందులో ఉపాధి హామీ, పంచాయతీరాజ్, అటవీశాఖ ఆధ్వర్యంలో ఏడాది కాలంలో సీసీరోడ్లు, మురికి కాలువల నిర్మాణం, పూడికతీత, మట్టిరోడ్లు, వన నర్సరీలు, మొక్కలు నాటడం తదితర పనులకు సంబంధించి రూ.7, 27,87,0,63 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఉపాధిహామీ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదికలో మస్టర్లు సిద్ధం చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. వీటికి సంబంధించి గ్రామాలవారిగా పత్రాలను సామాజిక తనిఖీ అధికారులకు అప్పగించనున్నట్లు చెప్పారు. సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఎస్ఆర్‌పీ, డీఆర్‌పీ, వీఎస్‌వోలు చదివి వినిపించునట్లుగా చెప్పారు. నేడు(గురువారం) ఉపాధిహామీ సామాజిక ప్రజా వేదికలో తనిఖీల బృందాలు నివేదికలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

'ఆరోపణలకు భయపడే ప్రసక్తే లేదు'

నవతెలంగాణ-గణపురం

కేటీఆర్‌పై వస్తున్న ఆరోపణలకు భయపడే ప్రసక్తి లేదని ఎలాంటి తప్పు చేయలేదని, కావాలనే కేసులు సృష్టిస్తున్నారని కేటీఆర్‌సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్‌రావులు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేటీఆర్‌పై వస్తున్న ఆరోపణలకు ఏవిధంగా అయిన ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇది కేవలం రాజకీయ కక్షేనని ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ కుట్రేనన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షులు.కూకట్ల దేవేందర్ పటేల్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు జన్నె శ్రీకాంత్, కేటీఆర్ రేగొండ మండల అధ్యక్షులు అనూష్‌రెడ్డి, గణపురం మండల అధ్యక్షులు కర్రె పవీణ్ తదితరులు పాల్గొన్నారు

వారిపై చర్యలు తీసుకోవాలి : బాధితులు

నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సుంకర పూర్ణచందర్‌రావు భూమి ఒడ్డున ఉన్న 20 తాటి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత గౌడ్స్ కోరారు. బుధవారం వారు మాట్లాడారు. గౌడ కుల సంఘం వారు అక్టోబర్‌లో పంచుకున్నారు. అలాంటి చెట్లను గౌడ కులస్తుల సంఘం నాయకులను అడగకుండా, ఎలాంటి పర్మిషన్ లేకుండా తాటి చెట్లను తొలగించి గీతవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న గౌడ కులస్తులను రోడ్డు పాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గౌడ కులస్తులకు ఎక్సైజ్ అధికారులు, పోలీస్ సిబ్బంది న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం భిక్షపతిగౌడ్, కుందనపల్లి గౌడ సంఘం నాయకులు పొన్నం తిరుపతిగౌడ్, దొమ్మాటి కొమురయ్యగౌడ్, ముంజల తిరుపతిగౌడ్, పొన్నం సాంబయ్యగౌడ్, దొమ్మాటి రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ ప్రదేశాల్లోనే పతంగులు ఎగరవేయాలి

ఎన్‌పీడీసీఎల్ డీఈ పులుసం నాగేశ్వరావు

నవతెలంగాణ-తాడ్వాయి

విద్యుత్ లైన్లకు దూరంగా ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగరవేయాలని, ములుగు జిల్లా ఎన్‌పీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) పులుసు నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాతి పండుగ సందర్భంగా పిల్లలు, పెద్దలు సంతోషంగా పతంగులు ఎగురవేయడం తెలంగాణలో ఒక సాంప్రదాయకంగా వస్తున్నదని, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో పతంగులు ఎగురవేయడం శ్రేయస్కరమన్నారు. విద్యుత్ లైన్ల వద్ద, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద పతంగులు ఎగురవేసినట్లయితే, ఆ పతంగుల మాంజాలు విద్యుత్ లైన్లపై, ట్రాన్సఫార్మర్లపై పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అందువల్ల విద్యుత్ లైన్లు లేని బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే ఎగరవేసి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

అమలు చేస్తాం : ఆర్డీవో వెంకటేష్

నవతెలంగాణ - ములుగు

కన్న తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలు చూసుకోని పక్షంలో స్థిరాస్తి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని, జిల్లాలో సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామని ములుగు ఆర్‌డీవో, డివిజనల్ మేజిస్ట్రేట్ అధికారి వెంకటేష్ బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వ ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేసి కేసులను నమోదు చేస్తామన్నారు. రానున్న రోజులలో ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోని పక్షంలో ఫిర్యాదు చేయాలన్నారు.

సైకిళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మూడు చక్రాల సైకిళ్ల కోసం దివ్యాంగుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బుధవారం జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మూడు చక్రాల సైకిళ్లు జిల్లా సంక్షేమ కార్యాలయంలో ఉన్నట్లు తెలిపారు. అవసరం ఉన్న దివ్యాంగులకు పంపిణీ చేయడం జరుగుతుందని, కావున మూడు చక్రాల సైకిళ్లు కావాల్సిన దివ్యాంగులు జిల్లా సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని. పూర్తి వివరాల కోసం 9652311804లో సంప్రదించాలన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కొరకు ఆన్‌లైన్‌లో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం తెలిపారు. ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు https://tgcet.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 1వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆయనవెంట అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఆర్డీవో మంగిలాల్, డీసీవో భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ములుగు : ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ప్రవేశాల కోసం https://tgcet.cgg.gov.in ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 1వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.